కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శుక్రవారం 18 అక్టోబర్ 2024

సంపుటి: 14, సంచిక: 197, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

తెలంగాణలో పెరగనున్న మద్యం ధరలు!

హైదరాబాద్ అక్టోబర్ 17 (నిఘా న్యూస్): తెలంగాణలో మద్యం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోంది. ఈ ఏడాది కూడా మద్యం ద్వారా భారీగా ఆదాయం ఆర్జించాలని తెలంగాణ సర్కార్ భావిస్తోంది. అందులో భాగంగానే మద్యం ధరల పెంపునకు సిద్ధమైనట్లు సమాచారం. మద్యంతో ఎంజాయ్ చేస్తున్న మందుబాబులకు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం పెద్ద షాకే ఇవ్వబోతుంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మద్యం ఆదాయాన్ని అదనంగా మరో రూ.5,318 కోట్లకు పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా బీర్ల ఉత్పత్తి కేంద్రాలకు చెల్లించే ధరలను ప్రభుత్వం ప్రతి రెండేళ్లకొకసారి పెంచుతుంది. అలాగే ..మిగతా 2లో

మరో ఐదు రోజులు వానలు

హైదరాబాద్ అక్టోబర్ 17(నిఘా న్యూస్): తెలంగాణలో రాబోయే ఐదురోజులు వానలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర కోస్తా, తమిళనాడులో కేంద్రీకృతమైన అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితలం ఆవర్తనం కొనసాగుతుంది. సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశకు వంగి ఉందని పేర్కొంది. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఈ నెల 20 వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. దాని ప్రభావంతో 22 వరకు బంగాళాఖాతంలో అల్పపీడనం ..మిగతా 2లో

సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

కేంద్రానికి సిఫార్సు చేసిన సిజెఐ డివై చంద్రచూడ్

న్యూఢిల్లీ అక్టోబర్ 17(నిఘా న్యూస్): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నవంబర్ 10తో ముగియనుంది. దాంతో తన తరువాత సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ఆయన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. సుప్రీంకోర్టులో చంద్రచూడ్ తర్వాత సీనియర్ జడ్జిగా ..మిగతా 2లో

రచ్చబండకు... రా... కేసీఆర్

సకల సౌకర్యాలు కల్పిస్తాం మూడు నెలలు కేటీఆర్ ఈటల మూసిలో కాపురం చేయగలరా..!

గతంలో మీరు ఏం చేశారో, ఇక మేము ఏం చేయ బోతున్నామో చర్చించుకుందాం రండి

- అధికారాన్ని అడ్డం పెట్టుకుని దోపిడీ చేసిన దొంగలు స్వేచ్ఛగా తిరుగుతున్నారు
- మూసీ సుందరీకరణ కాదు, మూసీ నది పునరుజ్జీవం
- మూసీ మురికి నుంచి పేదలను కాపాడుతాం
- మూసి లోని పేదలకు సకల సౌకర్యాలు కల్పిస్తాం
- పేదలను తరిమి కొట్టేంత దుర్మార్గం చేయలేదు
- మల్లన్నసాగర్, కొండపోచమ్మ బాధితులను హింసించిన బీఆర్ఎస్
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్ లాగ రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు

హైదరాబాద్ అక్టోబర్ 17(నిఘా న్యూస్): తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు,మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పార్టీలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు వెల్లడిరచారు. 'మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని ఈ ప్రాజెక్టు తలపెట్టామని అన్నారు. నగరం మధ్య గుండా నది వెళ్తున్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీ ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మల్లన్న సాగర్, వేమలఘాట్‌లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు. మూసి పై చర్చించడానికి సెక్యూరిటీ లేకుండా తాను ఒక్కడినే రంగనాయక్ సాగర్, కొండపోచమ్మ ఇలా ఎక్కడికైనా నేను వస్తానని రేవంత్ సవాల్ విసిరారు. నేడు మూసీ నది కాలుష్యానికి ప్రతీకగా మారింది. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి. మల్లన్నసాగర్‌లో మునిగిపోయిన 14 గ్రామాల్లో ఎలా వ్యవహరించారో తెలుసా, మేం ఉన్నపళంగా, నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదు. నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి, రూ.25వేలు ఇచ్చాం. చెరువుల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా కూల్చింది. మూసీ పరివాహకంలో ఎవరి ఇళ్లను హైడ్రా కూల్చలేదు. చినుకు పడితే చాలు హైదరాబాద్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్లపై ..మిగతా 2లో

కేంద్రంలో జుమ్లా పీఎం... రాష్ట్రంలో హౌలా సీఎం

తెలంగాణను నాశనం చేసిన బీజేపోడు మెసలడు మాట్లాడడు

కాంగ్రెస్ పాలనలో దోపిడీ పెరిగింది.. బీజేపీ మత రాజకీయాలు చేస్తోంది

బీఆర్ఎస్‌వి, సమావేశంలో కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్ అక్టోబర్ 17(నిఘా న్యూస్): రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడే ప్రసక్తే లేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం బంద్ అయితే.. సమాజం తరపున కొట్లాడడం బంద్ అయితే.. పేద ప్రజల తరపున మాట్లాడడం బంద్ అయితే తెలంగాణ మూగబోతది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎందుకంటే బీజేపోడు మాట్లాడడు. తెలంగాణన నాశనం చేసిన బీజేపోడు మెసలడు. బడే భాయ్ చోటే భాయ్ ఒక్కటే. పైననేమో జూమ్లా పీఎం.. ఇక్కడ్నేమో హౌలా సీఎం.. ఈయనకు ఏం తెల్వది. ఆగమాగం అవుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ సమావేశంలో కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దోచుకోవడంలో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఓ బిల్డర్ తనకు వద్దకు వచ్చి.. హైదరాబాద్‌లో కరెంట్ కనెక్షన్ కోసం 25 లక్షలు సమర్పించుకున్నట్లు చెప్పాడు. కాంగ్రెస్ నేతలు అందినకాడికి దోచుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత పది నెలల్లో అత్యంత కష్ట కాలాన్ని ఎదుర్కొన్నాం. ఎవరూ ఊహించని విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ప్రతిపక్షంలో కూర్చుంటామని ఊహించలేదు. డిసెంబర్ 7న కేసీఆర్‌కు ప్రమాదం జరగడం.. మూడు నెలల పాటు ఇబ్బందికి గురయ్యారు. ఓ పది మంది ఎమ్మెల్యేలు ..మిగతా 2లో

మూసీపై నేడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,అక్టోబర్17(నిఘా న్యూస్): సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. మూసీపై శుక్రవారం సాయంత్రం 4.30గంటలకు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తానని తెలిపారు. మూసీపై భారాస ప్రభుత్వం చేపట్టిన పనులు, మూసీ పునరుజ్జీవనం కోసం చేసిన ప్రయత్నాలు, ప్రణాళికలు వివరిస్తామన్నారు. గురువారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలను సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

జమిలి ఎన్నికలకు సిద్ధం కావాలి

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైకాపా సిద్ధం

ఇచ్చిన హామీలు నెరవేర్చలేక చతికిల పడ్డారు

దొంగకేసులతోనే పోలీసులకు సరిపోతోంది

పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన జగన్

అమరావతి అక్టోబర్ 17(నిఘా న్యూస్): జమిలి ఎన్నికలు అంటున్నారని, అందువల్ల మనమంతా అందుకు సిద్ధంగా ఉండాలని వైకాపా అధినేత వైస్ జగన్ అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన సన్నద్ధం కావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తగిన సమయం ఉంటుందని, పార్టీని మరింత పటిష్టం చేయడానికి మంచి అవకాశం ఉంటుందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ పేర్కొన్నారు. ప్రతిక్షంగానూ, అధికారంలోనూ, మళ్లీ ఇప్పుడు ప్రతిపక్షంగానూ పార్టీ ఉందన్నారు. అన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలతో వైఎస్ జగన్ సమావేశం అయ్యారు. ప్రజల్లోకి మనం ధైర్యంగా వెళ్లగలుగుతామని.. టీడీపీ కూటమి కార్యకర్తలు ధైర్యంగా వెళ్లగలుగుతారా అంటూ జగన్ ప్రశ్నించారు. టీడీపీ వాళ్లు ప్రజల ఇళ్లకు పోయే పరిస్థితులు లేవన్నారు. ప్రతి కుటుంబానికి మంచి చేసే కార్యక్రమాలు మనం చేశామన్నారు. కాని, చంద్రబాబు అబద్దాలకు రెక్కలు కట్టారని విమర్శించారు. ప్రతి ఇంటికీ వైసీపీ నాయకులు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేశారని, అమలు చేసిన హామీలే వైసీపీకి శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రిపేర్‌గా ఉండాల్సిన సమయం వచ్చిందన్నారు. 15 ఏళ్లలో పార్టీ ప్రస్థానం ముందుకు సాగిందన్నారు. కాకపోతే మనం ఆర్గన్మైజ్డ్‌గా యుద్ధంచేస్తున్నామా లేదా అన్నది చాలా ముఖ్యమని పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థీకృతంగా ముందుకు సాగితేనే అది మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. అప్పుడే మనం రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ ఎఫెక్టివ్‌గా ఉంటామని పేర్కొన్నారు. జమిలి ..మిగతా 2లో

షేక్ హసీనాపై అరెస్ట్ వారెంట్

నవంబర్ 18లోగా హాజరు పర్చాలని కోర్టు ఆదేశం

ఢాకా అక్టోబర్ 17(నిఘా న్యూస్): బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై అరెస్టు వారెంట్ జారీ అయింది. ఆ దేశానికి చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఈ వారెంట్ ఇచ్చింది. నవంబరు 18లోగా ఆమెను అరెస్టు చేసి తమ ఎదుట హాజరు పరచాలని ఐసీటీ చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం ..మిగతా 2లో

గ్రూప్ 1 పరీక్షల నిర్వహణపై సీఎస్ సమీక్ష

ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు గ్రూప్ 1 మెయిన్స్

హైదరాబాద్ అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సచివాలయం నుంచి డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీ డీసీఎల్ ఎండీ ముషాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని ..మిగతా 2లో

రైల్ రిజర్వేషన్‌లో మార్పులు

120 రోజుల నుంచి 60 రోజులకు కుదింపు

నవంబర్ ఒకటో తేది నుంచి అమలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): టికెట్ రిజర్వేషన్లకు సంబంధించి భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ప్రయాణానికి 120 రోజుల ముందుగానే బుకింగ్ చేసుకునే సదుపాయం ఉండగా, దానిని 60 రోజులకు కుదించింది. ఇందుకోసం ఐఆర్‌సీటీసీ నిబంధనల్లో మార్పులు చేసింది. నవంబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది. అయితే, ఇప్పటికే బుకింగ్ చేసుకున్న వారికి మాత్రం ఎటువంటి ఇబ్బంది ఉండదని రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. కొత్త నిబంధన నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నప్పటికీ అక్టోబర్ 31 వరకు బుకింగ్ చేసుకునే వారికి పాత నిబంధన వర్తిస్తుంది. తాజ్ ఎక్స్‌ప్రెస్ , గోమతి ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్ల బుకింగ్‌లో ఎటువంటి మార్పు లేదు. ఇప్పటికే వాటిలో బుకింగ్ వ్యవధి తక్కువగా ఉంది. ఇక విదేశీ పర్యటకులు మాత్రం 365 రోజుల ముందుగానే టికెట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా ఇందులోనూ ఎలాంటి మార్పూ లేదు. ఇదిలా ఉంటే, గతంలోనూ రైల్వే ముందస్తు బుకింగ్ ప్రయాణానికి 60 రోజుల ముందే ఉండేది. దానిని 120 రోజులకు పెంచిన భారతీయ రైల్వే తాజాగా మళ్లీ మునుపటి వ్యవధికే మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ షేరు విలువ 2 శాతం మేర క్షీణించి రూ.873 వద్ద ట్రేడవుతోంది. గడువు కుదింపు వల్ల ఆ మేర క్యాన్సిలేషన్లు తగ్గి ఐఆర్‌సీటీసీకి ఆదాయం తగ్గే అవకాశం ఉండడమే దీనికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.

కళ్లు మూసుకుని తెరుచుకునే లోగా ఎన్నికలు

టీడీపీ కార్యాలయంపై దాడిలో నేను లేను

సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చే యత్నం

విచారణ అనంతరం మీడియాతో సజ్జల

అమరావతి అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ఏపీలో నెలకొన్న సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి వైసీపీ నాయకులపై ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయిస్తుందని వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. టీడీపీ కార్యాలయంపై దాడికేసులో మంగళగిరి పోలీస్‌స్టేషన్‌లో విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కేవలం వైసీపీ పార్టీకి చెందిన నాయకులపై దాడులు, అక్రమ కేసులు పెడుతూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సమస్యల నుంచి దృష్టిని మరల్చడానికి తప్పుడు వాంగ్మూలం ..మిగతా 2లో

పెట్టుబడుల వేటలో లోకేశ్

ఈనెల 25 నుండి అమెరికాలో పర్యటించనున్న మంత్రి ఐటి సినర్జీ కాన్ఫరెన్స్‌కు హాజరు

2

రేవంత్‌కు మందకృష్ణ హెచ్చరిక

రేవంత్‌వి తేనె పూసిన మాటలు

సుప్రీమ్ ఉత్తర్వులను అమలు చేయాల్సిందే

మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు

2

ఏపీ సీఎస్‌కు... తెలంగాణ ఐఏఎస్‌ల రిపోర్ట్

డీవోపీటీ ఆదేశాల మేరకు నిర్ణయం

అమరావతి అక్టోబర్ 17(నిఘా న్యూస్): డీవోపీటీ ఆదేశాల మేరకు నలుగురు ఐఏఎస్ అధికారులు గురువారం ఏపీలో రిపోర్టు చేశారు. తెలంగాణ హైకోర్టు డీవోపీటీ ఆదేశాలపై జోక్యం చేసుకునేందుకు నిరాకరించడంతో తెలంగాణ నుంచి రిలీవ్ అయిన ఆమ్రపాలి కాట, ..మిగతా 2లో

స్థానిక సమస్యల పరిష్కారానికి సిఎస్ఆర్ నిధులు

జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్ చెరు అక్టోబర్ 17 (నిఘా న్యూస్): పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని పరిశ్రమల నుండి కేటాయించబడిన సిఎస్ఆర్ నిధులను స్థానిక గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కేటాయించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం సంగారెడ్డిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వల్లూరి క్రాంతితో ఎమ్మెల్యే జిఎంఆర్ కలిసి పలు అంశాలపై విజ్ఞాపన పత్రం అందించారు. ప్రధానంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని జిన్నారం, గుమ్మడిదల, పటాన్ చెరు మండలాల పరిధిలో గల వందలాది పరిశ్రమలు తమ లాభాల్లో కొంత భాగాన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కి కేటాయించి, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ నిధులను స్థానిక అభివృద్ధికి కాకుండా జిల్లాలోని ఇతర ప్రాంతాలకు కేటాయించడం మూలంగా, పరిశ్రమలకు భూములు అందించి కాలుష్యం మూలంగా ఇబ్బంది పడుతున్న స్థానిక గ్రామాల ప్రజలు అభివృద్ధికి దూరం అవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పరిశ్రమలు నెలకొల్పిన గ్రామాల పరిధిలోనే సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టి బిల్లులు రాక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నూతన పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతోందని తెలిపారు. పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి వేడుకలు

ఆదివాసి జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బా శీను

డోర్నకల్ అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ఆదివాసి నాయకపోడు జల్ జంగల్, జామిన్ నినాదంతో అడవి బిడ్డల స్వచ్ఛ స్వతంత్రం కోసం పోరాటం చేసిన యోధుడుగిరిజనుల ఆరాధ దైవమైన కొమరం భీమ్ 84వ వర్ధంతి సందర్భంగా గురువారం మండలంలోని బూరుగుపాడు గ్రామంలో ఘనంగా నివాళులు తన భూమిలో నుంచి నిర్దాక్షణంగా గెంటేయడంతో కొమరం భీమ్ ఆధ్వర్యంలో 1940 జోడేఘాట్(బాబీ జెర్రీ) సాయుధ తిరుగుబాటు మొదలైంది. కొమరం భీమ్ ఆశయంతో ఆయన అడుగుజాడల్లో పని చేద్దామని నాయకపోడు సేవా సంఘం మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బా శ్రీను ఆధ్వర్యంలో కార్యక్రమానికి దబ్బా వెంకన్న డోర్నకల్ మండలం సిపిఎం నాయకులు అన్నే గాని శ్రీనివాస్ దబ్బా ముత్యాలదరావు చిర్ర శ్రీను దబ్బా అజయ్ కుమార్ పాల్గొన్నారు.

వేడుకగా అమ్మవారి ఊరేగింపు

నిర్వాహకుడిని సన్మానించి 25 వేల నగదు అందుచేత

రామసేన అధ్యక్షులు కంబాల

గోకవరం అక్టోబర్ 17 (నిఘా న్యూస్): గోకవరం దేవీచౌక్ శ్రీ కనకదుర్గమ్మ వారి నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని, అమ్మవారు ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా జరుపుకోవడం జరిగిందని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలను తిలకించడానికి గోకవరంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, మండలాల నుంచి వేలమంది ప్రజలు తరలివచ్చారని, వారందరి మనసులను రంజింప చేసి, ఆనందం కలిగించేలా కింతాడ రమణ, దుర్గ వారి సిబ్బంది ఊరేగింపులో అద్భుతంగా బాణసంచా కాల్పులు చేపట్టారన్నారు. ఇవి తన మనసుకు ఎంతో సంతోషాన్ని కలిగించాయన్నారు. కింతాడ రమణను ఘనంగా సత్కరించి, వారికి వాళ్ల సిబ్బందికి కలిపి రూ.25 వేలు నగదును బహుమతిగా అందజేశారు. అలాగే భర్త చనిపోయి ఏ ఆదరణ లేని మహిళలకు, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ప్రతి నెల 25 కిలోల బియ్యం బస్తాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, దీనిలో భాగంగా కామరాజుపేట గ్రామం నుంచి 15 మంది మహిళలు తమకు కూడా సహాయం చేయాలని తన వద్దకు రావడం జరిగిందని తెలిపారు. త్వరలోనే వారికి కూడా బియ్యం బస్తాలు అందిచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌నేత తల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే

నాచారం అక్టోబర్ 17 (నిఘా న్యూస్): నాచారం డివిజన్ సీనియర్ నాయకుడు ఉద్యమకారుడు టేకులపల్లి రామచందర్ తల్లి వజ్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి, ఇంటికి వచ్చి ఆరోగ్యం గురించి తెలుసుకోవడం జరిగింది. ప్రతిరోజు మాత్రలు క్రమం తప్పకుండా వేసుకోవాలి అన్నారు. డాక్టరు సలహాలను సూచనలను పాటించి ఆరోగ్యం మెరుగు పరచుకోవాలన్నారు. ఎలాంటి వైద్యం సహాయం కావాలన్నా అందుబాటులో ఉంటామని సందర్భంగా అన్నారు.

ఎమ్మెల్యేను కలసిన ఏఈ,డీఈ

మలక్ పేట్ అక్టోబర్ 17(నిఘా న్యూస్): అధికారులు ఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బీన్ అబ్దుల్లా బలాల అన్నారు. గురువారం మలక్ పేట్ కి నూతనంగా నియమకమైన విద్యుత్ శాఖ ఏ ఈ,డీ ఈ లు మలక్ పేట్ ఎమ్మెల్యేని కలిశారు.నూతనంగా భాధ్యతలు స్వీకరించిన ఆధికారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నియోజకవర్గ పరిదీ అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చించారు.

రచ్చబండకు రా... కేసీఆర్

మొదటి పేజీ తరువాయి...

పడిన వర్షపు నీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా అలాగే రోడ్లపై ఉండాలా అని సీఎం ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టుకు ఎందుకు చేపట్టారో వివరించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణ అంశంపై వివాదం మరింత చెలరేగు తుండటంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం మీడియా ముందుకు వచ్చారు. మూసీ వివాదంపై స్పష్టత ఇచ్చారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని, అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విద్యావంతుల నుంచి నిరక్షరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పించాలన్నారు. గత ప్రధానులు పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేశారని, గత ప్రధానులు సంస్కరణలు తెచ్చిన ప్రతిసారీ కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చిందని సీఎం గుర్తు చేశారు. 10 నెలలుగా అధికారులు నిద్రాహారాలు మాని మూసీపై పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారన్నారు. విప్లవాత్మక నిర్ణయాలను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని అన్నారు. విష వలయంలో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్ట్రాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని,మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారు. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాట్గెన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా సీఎం పేర్కొన్నారు. 'మూసీ సుందరీకరణ కోసం ప్రణాళికలు రూపొందించామని కేటీఆర్ అనలేదా, అడ్డుకుంటున్న నేతలు మూడు నెలలు మూసీ ఒడ్డున జీవించాలి. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల మూడు నెలలు మూసీ ఒడ్డున ఉండాలి. వాళ్లు మూడు నెలలు అక్కడ ఉంటామంటే కావాల్సిన వసతులు కూడా కల్పిస్తాం. ఆ ముగ్గురూ మూడు నెలలు అక్కడ ఉంటే, ఈ ప్రాజెక్టును ఆ పేస్తాం. మూసీ పరివాహకంలోనే ఉండి ప్రజల కోసం పోరాడాలి, వారి జీవితం బాగుందని నిరూపించాలి. మూసీ ప్రజల కోసం ఏం చేద్దామో అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలి. మూసీ పునరుజ్జీవం కోసం మీ వద్ద ఉన్న ప్రణాళిక చెప్పండి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపక్ష నేతల సందేహాలు ఏమిటో చెప్పాలి' అని సీఎం ప్రశ్నించారు. మీడియా సమావేశంలో సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

షేక్ హసీనాపై అరెస్ట్ వారెంట్

మొదటి పేజీ తరువాయి...

తన ఆదేశాల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో ప్రధానిగా ఉన్న షేక్‌హసీనా పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. తర్వాత నుంచి ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు జరిగిన మారణహోమం, ఇతర నేరాల ఆరోపణలపై హసీనాకు వ్యతిరేకంగా ఐసీటీకి 60 ఫిర్యాదులు అందాయి. వాటిపై ట్రైబ్యునల్ ఇటీవల దర్యాప్తు ప్రారంభించింది. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమెను బంగ్లాదేశ్‌కు రప్పిస్తామని, ఆమెపై అరెస్టు వారెంట్లు జారీ చేస్తామని ఐసీటీ నూతన ప్రాసిక్యూటర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆమెను స్వదేశానికి రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. హసీనా పాలనపై తీవ్ర నిరసన వ్యక్తంచేసిన విద్యార్థి సంఘాలు ఆమె భారత్‌లో ఉండటాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదిలాఉంటే హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) భారత ప్రభుత్వాన్ని డిమాండు చేసిన సంగతి తెలిసిందే. మరోపక్క ఆమె దౌత్య పాస్‌పోర్టు రద్దయిన సంగతి తెలిసిందే. హసీనా హయాంలో ఎంపీలకు జారీ చేసిన దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లా హోం మంత్రిత్వ శాఖ వెల్లడిరచింది. ఈ పాస్‌పోర్టు ఉన్నవారు కొన్ని నిర్దిష్ట దేశాలు వీసా లేకుండా ప్రయాణించే వీలు ఉంటుంది. ఆగస్టు 5న పదవి నుంచి దిగిపోయి భారత్‌కు చేరుకున్న తర్వాత బహిరంగంగా ఎక్కడా కనిపించలేదు. ఇదిలా ఉంటే హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం అన్ని యత్నాలు చేస్తందని ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ గతంలో పేర్కొంది. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో పాటు 45 మందిపై బంగ్లాదేశ్ ఇంటర్నేషన్ క్రైమ్ ట్రిబ్యునల్ గురువారం అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. అరెస్టు వారెంట్లు జారీ అయిన వారిలో అవామీ లీగ్‌కు చెందిన పలువురు నాయకులు సైతం ఉన్నారు. విద్యార్థుల ఉద్యమం నేపథ్యంలో జరిగిన మారణహోమం, ఇతర నేరారోపణలపై క్రైమ్ ట్రైబ్యునల్‌లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేయాలని కోరుతూ ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన రెండు పిటిషన్లపై జస్టిస్ మహ్మద్ గోలం ముర్తజా మజుందార్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని చీఫ్ ప్రాసిక్యూటర్ మహ్మద్ తాజుల్ ఇస్లాం వెల్లడిరచారు. నవంబర్ 18లోగా షేక్ హసీనా సహా మొత్తం 46 మందిని అరెస్ట్ చేసి హాజరుపరచాలని ధర్మాసనం అధికారులను ఆదేశించింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమం హింసాత్మకంగా సాగిన విషయం తెలిసిందే. ఉద్యమాన్ని అణిచివేసేందుకు షేక్ హసీనా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విద్యార్థి నేతలు ఆరోపించారు. హింసాత్మక ఘటనలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. నిరసనలు మరింత ఉధృతం కావడంతో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్‌కు వచ్చారు. ఆమె ప్రస్తుతం భారత్‌లోనే ఆశ్రయం పొందుతున్నారు. హసీనా రాజీనామా తర్వాత నోబెల్ గ్రహీత, ఆర్థిక వేత్త మొహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడిరది. ఈ ప్రభుత్వం విద్యార్థి ఉద్యమంలో హింసకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నది.

పెట్టుబడులకు వేటలో లోకేశ్

అమరావతి అక్టోబర్ 17(నిఘా న్యూస్): ఏపీలో పెట్టుబడులపై ఈ నెల 25 నుంచి మంత్రి నారా లోకేశ్ అమెరికాలో పర్యటించను న్నారు. నవంబర్ ఒకటో తేదీ వరకు శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో లోకేశ్ పర్యటించనున్నారు. ఈ నెల 25 తేదీన అమెరికాలోని శాన్‌ఫ్రాన్సి స్కోలో జరిగే ఐటీ సినర్జీ కాన్ఫరెన్స్‌కు మంత్రి హాజరు కానున్నారు. ఏపీలో పెట్టుబడులపై ప్రముఖ కంపెనీలతో మంత్రి లోకేశ్ భేటీ కానున్నారు. నారా లోకేష్ వెంట సీఎం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపీఈడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ వెళ్లనున్నారు. అప్పటి వరకూ ఏపీఈడీబీ సీఈఓగా సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి సురేష్ కుమార్‌కు ఆ బాధ్యతలను అప్పగించారు. రాష్ట్రంలో పెట్టుబ డులకు కొత్త పాలసీలతో ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఆహ్వానం పలుకుతున్న సంగతి తెలిసిందే. బెస్ట్ పారిశ్రామిక పాలసీలతో ఏపీ ఇప్పుడు పెట్టుబడులకు సిద్ధంగా ఉందంటూ ముఖ్యమంత్రి ట్వీట్ కూడా చేశారు. ఏపీలో కార్యకలాపాలకు పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ స్వాగతం అంటూ ముఖ్యమంత్రి స్వాగతం పలికారు. సమర్థుల్కెన యువత, స్నేహ పూర్వక ప్రభుత్వం, మౌళిక సదుపాయాలతో పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పెట్టుబడులతో మీ వ్యాపారం పెరుగుతుంది.మా రాష్ట్రం వృద్ధి చెందుతుంది అంటూ పారిశ్రామికవేత్తలకు సీఎం ఆహ్వానం పలికారు. ఈ క్రమంలోనే లోకేశ్ అమెరికా పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడిరది. ఆయన మంత్రిగా బాధ్యత స్వీకరించిన తర్వాత తొలిసారి అమెరికా పర్యటనకు వెళ్తున్నారు. ఏపీలో పెట్టుబడులను తీసుకుని రావాలని తద్వారా ఏపీలో ఉపాధి కల్పన అవకాశాలను పెంచాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోంది.

జమిలి ఎన్నికలకు సిద్ధం కావాలి

మొదటి పేజీ తరువాయి...

అంటున్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆర్గనైజ్డ్‌గా ఉంటే మన సన్నద్ధంగా ఉంటామని పార్టీ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రాష్ట్ర స్థాయి నుంచిజిల్లాల వరకూ కమిటీలు ఎలా ఉన్నాయి, అన్నదానిపై పరిశీలన, అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ పాత్రలను నిర్వర్తించాలన్నారు. మరో ఆరు నెలల్లో మళ్లీ సమావేశం ఏర్పాటయ్యే నాటికి గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు కావాలని సూచించారు. అనుబంధాల విభాగాలకు గ్రామస్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు కావాలన్నారు. బూత్ కమిటీలు కూడా ఏర్పాటు కావాలని వైఎస్ జగన్ పేర్కొన్నారు. కమిటీలు ఏర్పాటన్నది కాగితాలకే పరిమితం కాకూడదన్నారు. దానివల్ల పార్టీకి ఎలాంటి లాభం ఉండదని కమిటీల ఏర్పాటుపై పర్యవేక్షణ, పరిశీలన ఉండాలన్నారు. ఇలా చేయగలిగితే దేశంలోకెల్లా నంబర్ ఒన్ పార్టీగా మనం ఎదుగుతామన్నారు. గ్రామస్థాయి నుంచి మనకు కమిటీలు, నాయత్వం లేక కాదన్నారు. కాకపోతే వీటిని నిర్మాణాత్మక వ్యవస్థల్లోకి తీసుకురావాలని గ్రామస్థాయిలో కూడా నిర్మాణాత్మకంగా ఉండాలని వైసీపీ నేతలకు సూచించారు. అప్పుడు మనం ఇచ్చిన పిలుపుకు ఉద్ధృతమైన స్పందన వస్తుందన్నారు. వైఎస్ జగన్ మాట్లాడుతూ 'మనం ఇంట్లో కూర్చుంటే,ఏమీ జరగదు. మనం చొరవ తీసుకుని అంశాలపై స్పందించాలి. గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో, నియోజకవర్గాల స్థాయిలో, జిల్లాల స్థాయిలో ప్రజా సంబంధిత అంశాలపై స్పందించాలి. అన్యాయాలపై స్పందించాలి, బాధితులకు అండగా నిలవాలి. ఇంత దారుణమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూసి ఉండం. నాలుగు నెలల్లోనే ఈ ప్రభుత్వం వద్దురా అని ప్రజలు చెప్పే పరిస్థితి. నేనెప్పుడూ ఇలాంటి ప్రభుత్వాన్ని ఎక్కడా చూడలేదు. ప్రభుత్వం ఎలా విఫలమైందో నాకన్నా నాయకులుగా మీరే చెప్తారు. ఇప్పటికీ మనం ప్రతి ఇంటికీ సగర్వంగా వెళ్లగలం.ఎన్నికల మేనిఫెస్టోకు అర్థం తీసుకువచ్చిన పార్టీ మనది. బ్జడెట్‌తోపాటే మనం పథకాలు అమలు చేసే తేదీలతో సంక్షేమ క్యాలెండర్ రిలీజ్ చేసేవాళ్లం. ఇంతకుముందెన్నడూ ఇలా జరగలేదు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక బ్జడెట్‌ను కూడా ప్రవేశపెట్టలేక పోతున్నారు. ఎన్నికలప్పుడు ప్రచారంలో వారిలా మనం అబద్ధాలు చెప్పలేకపోయాం. ప్రతిపక్షంలో కూర్చోవడానికైనా మనం వెనకాడం కాని, అబద్ధాలు చెప్పలేం. నేను ఈ మాటలు చెప్తే ఎవ్వరికీ నచ్చకపోవచ్చు విలువలు, విశ్వసనీయ అనే పదాలకు అర్థం ఉండాలి. అధికారం ఉండొచ్చు పోవచ్చు కాని, మళ్లీ మనం అధికారంలోకి తీసుకు వచ్చేది మన విశ్వసనీయత, విలువలే. అవి లేనప్పుడు రాజకీయాలకు అర్థం లేదు. ప్రజలు మనం చేసిన మంచి పనుల గురించి ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. చెప్పివన్నీ జగన్ చేశాడని ప్రతి ఇంట్లోనూ చర్చ జరుగుతోంది.' అని జగన్ పేర్కొన్నారు. 'ఆరోగ్య శ్రీ పూర్తిగా నీరు గారిపోయింది, ఆరోగ్య ఆసరా లేదు. ఆస్పత్రులు నిర్వీర్యం అయిపోయాయి. మూడు త్రైమాసికాలు వచ్చినా విద్యాదీవెన, వసతి దీవెన లేదు. ఇంగ్లిషు మీడియం లేదు, సీబీఎస్ఈ లేదు, టోఫెల్ క్లాసులు లేవు. గోరుముద్ద కూడా పాడైపోయింది. అన్ని రంగాలూ దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయి.ఉచిత ఇన్సూరెన్స్ గాలికి ఎగిరిపోయింది. ఆర్బీకేలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయి. పంటలకు ఎంఎస్‌పీలు రాని పరిస్థితి. ఇంటివద్దకు సేవలు నిలిచిపోయాయి. ఏం కావాలన్నా మళ్లీ జన్మభూమి కమిటీలచుట్టూ తిరగాలి. లక్షన్నర పెన్షన్లు ఇప్పటికే తొలగించారు. లా అండ్ ఆర్డర్ సిట్యువేషన్ ఘోరంగా ఉంది. దిశయాప్‌కూడా ఏమయ్యిందో తెలియదు. దారుణంగా అత్యాచారాలు జరుగుతున్నాయి: పోలీసులు దొంగ కేసులకు పరిమితం అయ్యారు. డ్యూటీ మరిచిపోయి మూడు సింహాలకు సెల్యూట్ కాకుండా, రాజకీయనాయకులకు మడుగులొత్తుతున్నారు. ఎక్కడ చూసినా స్కాంలే కనిపిస్తున్నాయని జగన్ అన్నారు. 'ఇసుక టెండర్లకు రెండు రోజులే గడువు. కనీసం టెండర్లు పిలుస్తున్నారన్న విషయం ఎవ్వరికీ తెలియదు. టెండర్లు వేయడానికి ఎవ్వరూ కూడా పోని పరిస్థితి. ఇసుక రేటు మన హయాంకన్నా డబుల్ రేటు, ట్రిపుల్ రేటు. మన హయాంలో ప్రజలకు రీజనబుల్ రేట్లకు ఇసుక వచ్చేది. ప్రతి ఆదివారం ప్రతి నియోజకవర్గంలో రేట్లు ఇచ్చేవాళ్లం. అక్రమాలకు పాల్పడితే కేసులు పెట్టేవాళ్లం. అంత పగడ్బందీగా మనం అమలు చేశాం. ఇప్పుడు దీన్ని దోచుకోవడానికి పాలసీని మార్చారు. స్టాక్‌యార్డులు, రీచ్‌లు అధికారంలోకి వచ్చిన కొన్నిరోజులకే ఖాళీ చేసేశారు. లిక్కర్ గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు. మన హయాంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో దుకాణాలు నడిపాం. ఉన్న షాపులు తగ్గించి, పర్మిట్ రూమ్స్ పెట్టి, ట్రైమింగ్స్ తేసేసి, బెల్టుషాపులు లేకుండా చూసి, వాల్యూమ్స్ తగ్గించి ప్రజలకు మంచి చేసేలా చూశామని జగన్, కూటమి సర్కారుపై విమర్శలు గుప్పించారు.

తెలంగాణలో పెరగనున్న మద్యం ధరలు!

మొదటి పేజీ తరువాయి: ఈసారి వివిధ రకాల మద్యంపై రూ. 20 నుంచి రూ. 150 పెంచాల ని ప్రభుత్వాన్ని బ్రూవరీలు కోరాయి. ఏటా బతుకమ్మ, దసరా సందర్భంగా రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాలు భారీగా పెరుగుతున్నాయి. ఈసారి కూడా మందుబాబులు అదే ఒరవడిని కొనసాగిస్తూ భారీ రికార్డు నెలకొల్పారు. కేవలం 10 రోజుల వ్యవధిలో రూ.1,100 కోట్లకుపైగా మందును తాగేశారు. పది రోజుల్లో వెయ్యి కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్‌లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు, మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఏటా దసరా వేళ తెలంగాణలో మద్యం ఎక్కువ మొత్తంలో అమ్ముడవుతుంది. ఈ సారి అదే అంచనాతో ముందుగానే ఎక్సైజ్ శాఖ అధికంగా మద్యం నిల్వలను సిద్ధం చేసుకుంది. ఆర్డర్లు కూడా ఊహించిన దాని కన్నా అధికంగా ఉండటంతో రాష్ట్ర సర్కార్ ఖజానాకు కాసుల వర్షం కురిసింది. బార్లు సైతం తగినంత స్టాక్‌ను అందుబాటులో ఉంచాయి. దసరాకు ముందు నుంచే మొదల్కెన మద్యం కిక్కు శని, ఆదివారాల్లో పీక్స్‌కు చేరింది. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా, అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన 10 లక్షల 44వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజులవ్యవధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడు పోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో మద్యం అమ్మకాలు ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని సమకూర్చాయి. గత ఏడాది అక్టోబర్ 1 నుంచి 10వ తేదీతో పోలిస్తే ఈ ఏడాది ఇదే సమయంలో పది రోజులకు గానూ అమ్మకాలు కాస్త తగ్గాయి. గ్రేటర్ హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, శంషాబాద్, సరూర్‌నగర్, వికారాబాద్ జిల్లాల పరిధిలో 674 మద్యం దుకాణాలు ఉండగా, 2023లో మద్యం అమ్మకాల ద్వారా రూ.317 కోట్ల 21 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం రూ.312 కోట్లే ఖజానాకు వచ్చింది. గతంతో పోల్చితే ఎక్సైజ్ ఆదాయం రూ.5 కోట్ల 18 లక్షలు తగ్గడం గమనార్హం.

సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

మొదటి పేజీ తరువాయి...

ఖన్నా ఉన్నారు. జస్టిస్ చంద్రచూడ్ సిఫార్సులను కేంద్రం ఆమోదిస్తే 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా నియమితులు కానున్నారు. నియమితులైతే 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవిలో ఉంటారు. 2019లో ఢిల్లీ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఖన్నా పదోన్నతి పొందారు. నిబంధనల ప్రకారం జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రతిపాదనను కేంద్ర న్యాయశాఖ పరిశీలించి ప్రధానమంత్రికి పంపిస్తుంది. ప్రధాని మోదీ ఆమోదం తరువాత రాష్ట్రపతి వద్దకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోద ముద్రతో తదుపరి ప్రధాన న్యాయమూర్తి ఎంపిక ఖరారవుతుంది. 2022 నవం



భారతీయ సాహిత్యానికి ఆది గురువు, రామాయణ మహాగ్రంథ రచయిత మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికిపూలు సమర్పించి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-ముస్తాబాద్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్):

పేదింటి పెళ్లికి పుస్తే మట్టెలు అందజేత

ఉప్పల్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): మణి కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచికంటి రాజు వర్ధన్ గుప్త దంపతులు శుక్రవారం తల్లిదండ్రులు లేని ఆడపిల్ల పెళ్లికి పుస్తె, మట్టెలు పెళ్లి కూతురు బంధువులకు అందజేశారు. కీర్తిశేషులు సాలమ్మ, గోపాల్ ల పుత్రిక సంధ్యారాణి వివాహం ఈనెల 20వ తేదీ అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప లో బంధుమిత్రులు జరిపించనున్నారు. సంధ్యారాణి వివాహానికి పుస్తె మట్టెలు అందజేసినట్లు రాజ వర్ధన్ గుప్తా వెల్లడించారు. ఈ సందర్భంగా మంచి కంటి రాజు వర్ధన్ గుప్త మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం, తల్లిదండ్రుల దీవెనలతో వారి జ్ఞాపకార్థం మణి కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేస్తున్నట్లు వెల్లడించారు.

కొమరం భీమ్ కు సీఐ బత్తుల నివాళి

ఇల్లందు, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): కొమరం భీమ్ 84 వ వర్ధంతి సందర్భంగా ఇల్లందు బస్టాండ్ సెంటర్ లో గల కొమరం భీమ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన సిఐ బత్తుల సత్యనారాయణ తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య ఆదివాసి ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ నినాదంతో అడివి బిడ్డల స్వేచ్ఛ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన యోధుడు. ఆదివాసుల ఆరాధ్య దైవం కొమరం భీమ్ అడుగుజాడల్లో పయనిద్దాం. కొమరం భీమ్ పోరాట చరిత్ర స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆదివాసీ నాయకులు ధనసరి రామ్మూర్తి వట్టం కన్నయ్య ఈసం కృష్ణ దుర్గారపు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు,

ఆదికవి వాల్మీకి మహర్షికి జడ్పిటిసి నివాళులు

చంద్రగిరి, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): పాకాల మండలం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి శశిరేఖ ఆధ్వర్యంలో గురువారం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు పంచాయతీ కార్యదర్శులు,ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది కలిసి అర్పించారు. ఈ సందర్భంగా పాకాల జడ్పిటిసి నంగా పద్మజ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి మహాకవి, మహనీయులు, వారి జీవితం ఆదర్శనీయం,స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. రామాయణం రచించిన ఆదికవి మన వాల్మీకి మహర్షి అని గుర్తు చేశారు. వాల్మీకి మహర్షి జీవితాన్ని మనం ఆదర్శంగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పద్మనాభ చౌదరి,పంచాయతీ కార్యదర్శులు అభిద్, పవిత్ర, శివయ్య,సిబ్బంది జైరామ్,శివకుమారి,రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సిటీ కాలనీలో రోడ్డు నిర్మాణం చేపట్టండి

పహాడీషరీఫ్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): మినీ సిటీ కాలనీలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని అసోసియేషన్ సభ్యులు జల్పల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాదిక్, కమిషనర్ వాణి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు మినీ సిటీ కాలనీలో అస్తవ్యస్తంగా ఉన్న గుంతలు పడ్డ రహదారితో నిత్యం ఇబ్బందులు పడుతున్నామని సిసి రోడ్డు ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జలీల్, జనరల్ సెక్రెటరీ యాకూబ్ అలీ, ట్రెజరర్ బాసిత్ అలీ, మీర్జా ఫరీద్ బేగ్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఎమ్మెల్యే అండ

చిలుకానగర్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): చదువు బాధ్యత మీది ఫీజు బాధ్యత నాది అని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చదువుల్లో ప్రతిభ చూపుతున్న పేద విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచి వారి డాక్టర్ కలను నిజం చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడా లేనివిధంగా ఒక ప్రజలు ఎన్నుకోబడిన శాసనసభ్యులు పేద ప్రజల పిల్లల చదువుకు తాను అండగా నిలుస్తానని ఆర్థికంగా, అన్ని రకాలుగా వారికి తోడ్పాటు అందిస్తానని బండారి లక్ష్మారెడ్డి ముందుకు వచ్చారు.గురువారం చిల్కానగర్ డివిజన్ మల్లికార్జున్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న వి.నందిని, వొరుసు యాదమ్మ ఈదయ్య, కుమార్తె ఇటీవలే జరిగిన నీట్ ఎంట్రెన్స్ లో రాష్ట్రస్థాయిలో ఎంబిబిఎస్ పరీక్షల్లో ర్యాంకు సాధించడంతో ఎంబిబిఎస్ సీటు పొందారు. నందిని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గురువారం నేరుగా నందిని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడుతూ ఎంబిబిఎస్ పూర్తయ్యేవరకు ఐదు సంవత్సరాలకు కావలసిన ఫీజు రూపాయలు ఇరవై తొమ్మిది వేల చొప్పున ప్రతి సంవత్సరం తానే అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ మొదటి సంవత్సరం ఇరవై తొమ్మిది వేల రూపాయల చెక్కును నందినికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేద కుటుంబాల విద్యార్థులకు గవర్నమెంట్ కౌన్సిలింగ్లో ఎంబిబిఎస్ సీటు పొందిన ప్రతి ఒక్కరికి తాను ఆర్థికంగా అండగా నిలబడతానని వారికి కావలసిన ఐదు సంవత్సరాల ఫీజును తానే కడతానని అన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా, గ్రేటర్ బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పాల్గొన్నారు.

రాజీవ్ నగర్ తండాలో కార్డన్ సెర్చ్

ఇల్లందుద, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు మండలం రాజీవ్ నగర్ కాలనీ లో ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఆధ్వర్యంలో సిఐ బత్తుల సత్యనారాయణ కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సెర్చ్ లో భాగంగా పత్రాలు. ఇన్సూరెన్స్. లైసెన్స్ లేని 24 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రాజీవ్ నగర్ కాలనీ వాసులకు కొత్త చట్టాలు గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా కొత్తవారు ఊరికి వచ్చినట్లయితే వారి వివరాల గురించి తెలుసుకోవటం లేదా పోలీస్ వారికి ఇన్ఫర్మేషన్ ఇవ్వడం చేయాలని అదే విధంగా వాళ్ళ దొంగతనాలు చేసిన బైకులను మీకు అమ్మడం లేదా కుదువపెట్టడం ప్రయత్నం చేస్తూ ఉంటారు. అలాంటి వారి గురించి సమాచారం ఇవ్వాలన్నారు. హైవే పక్కనే నివసిస్తున్నారు కాబట్టి జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు లైసెన్స్ ఇన్సూరెన్స్ బండి డాక్యుమెంట్స్ కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల గాంజా గుట్కా పాన్ మసాలాలు ఎవరైనా అమ్మిన సేవించిన పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరు మత్తు పదార్థాలు సేవించరాదని వారి

జీవితాలు నాశనం చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా దొరికినచో కఠిన శిక్షలు ఉంటాయని కొత్త చట్టాల ప్రకారంగా శిక్షలు 20 సంవత్సరాల పైబడి ఉంటాయని ఎవరు ఇటువంటి వాటికి బానిసలు కావద్దని వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనారాయణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవంబరు 9 న పలాసలో సిపిఎం జిల్లా మహాసభలు

శ్రీకాకుళం, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): నవంబర్ 9,10 తేదీలలో పలాసలో జరగనున్న సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు నవంబర్ 9,10 తేదీల్లో పలాసలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9వ తేదీన ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందని, ఈ సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి తులసీదాసు ప్రసంగిస్తారని వారు తెలిపారు.ఈ మహాసభల్లో గత కార్యక్రమాలు సమీక్షించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర కమిటీ పిలుపుమేరకు ధరలు తగ్గించాలని నిరుద్యోగం సమస్యపై జమిలి ఎన్నికలు నిర్ణయం ఉప సంహరించాలని మహిళలపై అత్యాచారాలు అరికట్టాలని

కోరుతూ నవంబర్ లో ప్రజాహెూరు క్యాంపెయిన్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అర్ధరాత్రి బైక్ లకు నిప్పు..

అంబర్ పేట ప్రేమ్ నగర్ లో ఘటన

దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

అంబర్ పేట, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): అంబర్ పేట ప్రేంనగర్ లోని ఓ ఇంటి ఆవరణలో పార్కు చేసిన రెండు ద్విచక్ర వాహనాలకు గుర్తుతెలియని దండగులు నిప్పంటించారు. పాతకక్షల నేపథ్యంలో ఈ ఘటన జరిగినట్లు తెలిసింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ప్రేంనగర్ బస్తీలోని ఓ ఇంట్లో కె.బాలరాజు అనే వ్యక్తి ఒక రూమ్ లో, అరుణ్ కుమార్ అనే వ్యక్తి మరో రూమ్ లో అద్దెకు ఉంటున్నారు. అయాన్ హాస్పిటల్లో పని చేసే బాలరాజు బుధవారం రాత్రి విధులు ముగించుకొని ఇంటికి వచ్చాడు. రాత్రి 9 గంటల సమయంలో తన 5జి యాక్టివాను ఇంటి గల్లీలో పార్కింగ్ చేశాడు. అదే విధంగా మరో రూములో కిరాయికి ఉంటున్న అరుణ్ కుమార్ ఇటీవలనే తన స్నేహితుడు నవీన్ కుమార్ పేరు మీద ఓలా ఎలక్ట్రిక్ బ్యాటరీ వెహికల్ తీసుకున్నాడు. రోజు ర్యాపిడోలో పని చేస్తున్నాడు. అతను కూడా బుధవారం రాత్రి ఇంటికి వచ్చాడు. తన ఎలక్ట్రిక్ వాహనం బ్యాటరీ తీసి ఛార్జింగ్ పెట్టి నిద్రపోయారు. అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 1.20 సమయంలో ఆ గల్లీలో నుంచి పొగలు, మంటలు పైకి రావడాన్ని పై అంతస్తులో ఉండే రూప గమనించి అరుణ్ కుమార్ వాళ్లకు సమాచారం

అందించింది. అందరు నిద్రలేచి పై నుంచి నీళ్లుపోసి మంటలు ఆర్పారు. అప్పటికే రెండు ద్విచక్ర వాహనాలు చాలా భాగం కాలిపోయాయి. వెంటనే బాధితులు విషయాన్ని అంబర్ పేట పోలీసులకు తెలియజేయగా, ఇన్స్పెక్టర్ డి.అశోక్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. కాలిపోయిన వాహనాలను పోలీసెస్టేషన్కు తరలించారు. అనుమానితులైన ఇద్దరు యువకులను పోలీసులు అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భారీ వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం

- ఆందోళనలో రైతులు
- ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి

ముస్తాబాద్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి వరి ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయని రైతులు ఆందోళన చెందారు. ఉదయాన్నే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి నాయకులతో కలిసి కొనుగోలు కేంద్రాలకు చేరుకొని తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. పోతుగల్, గూడూరు, కొండాపూర్, చీకోడ్ గ్రామాల్లో ధాన్యం కేంద్రాలలో కొట్టుకుపోవడంతో రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం ఆదుకుంటుందని వారికి బాల్ రెడ్డి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం తడిసిన ప్రతి గింజను కొంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున రైతులకు అండగా ఉంటామని అలాగే టార్పాలిన్ కవర్లు సకాలంలో అందేలా ఇతర సౌకర్యాలను కూడా కల్పించే ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తలారి నర్సింలు బీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీల ప్రశాంత్ కేకే యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అరుట్ల మహేష్ రెడ్డి సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ క్యారం రాజు యూత్ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షుడు రంజాన్ నరేష్ తాళ్ల విజయ్ రెడ్డి చికోడు గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్, యారటి కరుణాకర్, ఎన్ఎస్ యుఐ జిల్లా కార్యదర్శి మిడిదొడ్డి భాను మామిండ్ల ఆంజనేయులు, ఈరవేని శ్రీనివాస్,మిడిదొడ్డి దేవయ్య, మెరుగు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రామ్ శంకర్ నగర్ లో కార్పొరేటర్ శ్రీవాణి పర్యటన

రామంతాపూర్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): రామంతాపూర్ డివిజన్ రాంశంకర్ నగర్ లో గురువారం కార్పొరేటర్ బండారు శ్రీ వాణీ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్న కార్పొరేటర్ కాలనీలో రూ.78 లక్షలతో జరుగుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకటరావు, మున్సిపల్ డి.ఇ.నాగమణి, వర్క్ ఇనస్పెక్టర్ మహేందర్ స్థానికులు పాల్గొన్నారు.

కొమరం భీమ్ కు ఆదివాసి నేతల నివాళులు

ఇల్లందు, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): కొమరం భీమ్ 84వ వర్ధంతి సందర్భంగా తుడుం దెబ్బ ఆదివాసి సంఘాలు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు మండలంలోని చల్లసముద్రం గ్రామపంచాయతీ ఒడ్డుగూడెం గ్రామంలో ఆదివాసీ ప్రజల నడుమ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి హక్కులను చట్టాలను కాపాడుతూ కొమరం భీమ్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకుపోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు దొర పటేల్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

10 వార్డులో రోడ్డును కమ్మేసిన చెట్లు

ఇల్లందు, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ఇల్లందు పట్టణ 10వ వార్డ్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదురుగా ఉన్న రోడ్లను పిచ్చి మొక్కలు కమ్మేస్తూ దర్శనమిస్తున్న పట్టించుకున్న అధికారులు లేరని ప్రజలు ఆరోపిస్తున్నారు. జెకె హనుమాన్ దేవాలయానికి దైవ దర్శనం చేసుకునే భక్తులు రోడ్డు వెంట నడవాలంటే విష సర్పాలు కోతుల బెడదతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్లకు ఇరువైపులా ఉన్న మొక్కలను చెత్తా చెదారాలను తొలగించాలని కోరారు.

కామాక్షి పురంలో బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం

హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

రామంతాపూర్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): రామంతపూర్ డివిజన్ కామాక్షి పురం లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీవాణి రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకటరావు లు పాల్గొని రామంతపూర్ డివిజన్ సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తోందన్నారు. స్వచ్ఛందంగా బిజెపిలో చేరేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ చింతోజు శ్రీనివాస చారి, ముత్తినేని జగదీష్, రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు వేములకొండ సోమశేఖర్ గౌడ్, రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉలుగొండ నారాయణ దాస్, తాళ్ల బాలకృష్ణ గౌడ్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి కల్మ కల్లా లింగం, ఉపాధ్యక్షులు పలుగుల అంజయ్య పటేల్, సుధా, తమ్మలిరవి,ప్రభాకర్ చారి, సుధాకర్ రెడ్డి, జిల్లా విశ్వకర్మ సెల్ కన్వీనర్ సుధాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ లో ఘనంగా వాల్మీకి జయంతి

మేడ్చల్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): వాల్మీకి మహర్షి జయంతి సంధర్భంగా మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహ రెడ్డి వాల్మీకి చిత్ర పఠానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు అనుసరించవలసిన ఆదర్శ కావ్యం రామాయణం అని, అటువంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి కారణజన్ముడు అని కొనియాడారు. వాల్మీకి జీవితం ఎంతో విలక్షణమైనదని, తన జీవితంలోని పాప, కర్మలను రామాయణం రచించడం ద్వార ప్రక్షాళన చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగి రెడ్డి, కౌన్సిలర్ దేవరాజ్ నాయకులు మర్రి నరసింహ రెడ్డి మల్లేష్ గౌడ్ మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడి ఎంపిపిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

జగ్గంపేట, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. అనంతరం నాయకులు కార్యకర్తలు రవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ తినిపించారు. అనంతరం జ్యోతుల నవీన్ కేక్ కట్ చేసి తోట రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి జడ్పిటిసి తోట గాంధీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, గండేపల్లి వైస్ ఎంపీపీ కుంచే రాజా, ప్రత్తిపాడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, బస్వా వీరబాబు, కిర్లంపూడి మండలం టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, నీలం శ్రీను, అనుకూల శ్రీకాంత్, కంచుమర్తి రాఘవ, బుపాలపట్నం ప్రసాద్, పైడిపాల సూరిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, జ్యోతుల రాంబాబు బో దిరెడ్ల సుబ్బారావు, మారిశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర యోధుడు షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి వేడుకలు

నివాళులర్పించిన టిజెయుజిల్లా అధ్యక్షుడు షానూర్

భువనగిరి, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): భువనగిరి పట్టణంలోని స్థానిక వినాయక చౌరస్తాలో గురువారం అక్షర యోధుడు, నిర్భయ జర్నలిస్టు షోయబ్ ఉల్లాఖాన్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యదర్శి గుర్రం నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు సుధ గాని నరేష్, షేక్ రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ుుుుుుుుుుుుుుుుుుుు-

26

మృతుల కుటుంబాలను పరామర్శించిన గాదరి

అడ్డగూడూరు అక్టోబర్ 17 (నిఘా న్యూస్): అడ్డగూడూరు మండలం చిర్రగూడూరు గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరాముల కనకయ్య ఇటీవల గుండెపోటుతో మరణించాగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు

లర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ అనంతరం అడ్డగూడూరు మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి భర్త దుర్గయ్య మాతృమూర్తి బాలెంల అయిలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య,మాజీ జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, మాజీ ఎంపిటిసి జనార్దన్ రెడ్డి,బాలెంల బాబు మహాజన్, పట్టణ అధ్యక్షులు దేవగిరి, మండల నాయకులు యల్లంల వీరస్వామి, పిల్లి గంగయ్య, బలెంల అయోధ్య, గజ్జెల్లి రవి,విద్యార్థి, యువ నాయకులు పయ్యావుల రమేష్ ,బాలెంల అరవింద్,గుడెపు పరమేష్, గుడెపూ నరేష్, కుతాటి గణేష్, మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి

వికారాబాద్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన రాజేష్ రెడ్డి సన్మాన సభకు ముఖ్య అతిథులుగా శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, బీసీ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు యం. రమేష్ మహారాజ్, కలెక్టర్ ప్రతిక్ జైన్ హాజరై గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డికి పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జిల్లా పరిధిలోని అన్ని గ్రంథాలయాలను అభివృద్ధి పథంలో కొనసాగిస్తామని వెల్లడించారు. గ్రంథాలయాలలో చదువుకుని ఎందరో విద్యార్థులు ఉన్నత పదవులలో ఉన్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ సైతం గ్రంథాలయాలలో చదువుకుని కలెక్టర్ పదవి పొందారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను.. ప్రజలకు చేర్చడమే ఇందిరమ్మ కమిటీల లక్ష్యం

ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులకు అందుతున్నాయి అన్నారు. ఇవి రెండూ కూడా మరింత పారదర్శకంగా ప్రజలకు చేర వేసేందుకే రాష్ట్రంలో సరికొత్తగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ఆరు డివిజన్లలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు కోసం సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీలు కీలక పాత్రను పోషించాలని సూచించారు. ప్రభుత్వ ఆలోచనలకు, లక్ష్యాలకు అనుగుణంగా ఈ కమిటీలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి టీపీసీసీ ప్రతినిది తౌఫిక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి సీత రాం రెడ్డి, నాచారం మహాకాళి దేవాలయ చైర్మెన్ కృష్ణ రెడ్డి, సుర్వి మురళి గౌడ్ లింగంపల్లి రామకృష్ణ, ప్రకాష్ రెడ్డి, మల్లాపూర్, నాచారం, ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు రఫీక్, బాకారం లక్ష్మణ్, శ్రీకాంత్ గౌడ్, విజయ్, కాప్రా సాయి, నెమలి అనిల్ కుమార్, సీనియర్ నాయకులు జలీల్ పాషా, లూకాస్, దేవి రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఆకారపు అరుణ్ పటేల్, అమరేశ్వరి, లింగం, నామ్ రాజి రెడ్డి, పూస సత్తయ్య, బొక్క సురేష్, సమియాల్, అజిజ్ ఖాన్, చింతల బాబురావు, బిట్ల రాము, జావేద్, రఘూవేంద్ర, గణేష్ నాయక్, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, రాజన్న, ఖజా మౌలానా,తోకట రాజు, చెటపు రాంరెడ్డి, గొరిగే మహేష్, నాగారం వెంకటేష్, భూత్కూర్ రాజు, కంచమిది శ్రీనివాస్, గొరిగే మల్లేష్, తుమ్మల రాజేందర్ రెడ్డి, అల్వాల్ భాస్కర్, చింతకింది శ్రీనివాస్, నూతలకంటి రాజు, వర్కల మహేష్ యాదవ్,అన్వార్ పాషా, ఆఫ్జాల్, సురేష్ యాదవ్, మౌలానా, నవీన్ యాదవ్, కుమార్ స్వామి, అలుగుల అనీల్ కుమార్,బాకారం అరుణ్, ప్రేమ్, మారేష్, బీరప్ప, మమత, ఎహ్ ఆర్ మోహన్, అబ్రహం, బాలరాజు, మునీర్, చెందు నాయక్, నరేష్, క్రాంతి, బాలు యాదవ్, యూసఫ్, ప్రవీణ్, రాకేష్ ఉమ చెందు భారతమ్మ, జయమ్మ, లీలావతి, సుష్మిత, మమతా,మంచాల రఘు, శ్రీరాములు, జంగయ్య, అంజయ్య, మహేందర్, రాధా కృష్ణ, గణేష్, జగదీష్, సిబ్బారావు, భారత్, గీత, జ్యోతి ప్రేమలత విజయ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ సభ్యుల ప్రమాణ స్వీకారం

- వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి
- మేడ్చల్ కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జ్ తో టకూర వజ్రేస్ యాదవ్

మేడ్చల్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): నూతనంగా నియమించబడ్డ మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై నూతన చైర్మన్,వైస్ చైర్మన్, 16 మంది డైరెక్టర్లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మార్కెట్ కి ధాన్యం తీసుకొని వచ్చిన రైతులకు మంచి సేవలు అందించాలని కోరారు.ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరగకుండా రైతులకి సరైన పరిపాలన అందించాలని సూచించారు. మార్కెట్ యార్డ్ లో రైతులకి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వారికి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు.నూతన పాలకమండలి మార్కెట్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్,కౌడే మహేష్ కురుమ, తూంకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల కృష్ణ యాదవ్, ఘట్ కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేష్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ,మేడ్చల్ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు నాచారం బాల మల్లేష్ యాదవ్,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వరదా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు నడికొప్పు రంజిత్ ముదిరాజ్,రామన్నగారి సంతోష్ గౌడ్,కుమార్ యాదవ్,రేగు సాయికిరణ్ కురుమ,శ్రీకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ విద్యార్థిని చితక బాదిన ప్రిన్సిపాల్

బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్

భువనగిరి, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని సిద్దార్థ ఐటిఐలో డీజిల్ మెకానిక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి పొన్నెబోయిన శివకుమార్ (17) ను, సిద్దార్థ ఐటిఐ ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి విచక్షణా రహితంగా కొట్టడం చాలా దారుణమని బాలల హక్కుల పరిరక్షణ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం ఐటిఐ లో బాదిత విద్యార్థి శివ కుమార్ ను కొడారి వెంకటేష్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మైనర్ విద్యార్థుల పట్ల ప్రిన్సిపాల్ అరాచకాలు, ఆగడాలు ఎక్కువయ్యాయని, తిడుతూ విద్యార్థులను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఐటిఐ విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉంటే డబ్బులు వసూలు చేయడం వార్షిక పరీక్షలు రాయడానికి డబ్బులు, చివరకు పాసైన తరువాత సర్టిఫికెట్ లు తీసుకోవడానికి కూడా ప్రిన్సిపాల్ డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. బాధిత విద్యార్థి గత వారం రోజులుగా కామెర్లతో అనారోగ్యంతో బాధపడుతున్నా, కనీసం మానవత్వం లేని ప్రిన్సిపాల్ కోపంతో కర్రతో విచక్షణ కోల్పోయి శరీరంపై వాతలు వచ్చే విధంగా కొట్టడం బాలల హక్కుల ఉల్లంఘనగా మేము భావిస్తున్నామని ఆయన అన్నారు. మూడు మాసాల క్రితమే ఐటిఐలో చేరిన విద్యార్థి పదవ తరగతి మెమో తెమ్మని చెప్పినా, తేలేదనే కోపంతో, ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి అగ్రకుల అహంకారంతో, దొర పోకడలతో, నియంతృత్వ దోరణులతో విద్యార్థుల పట్ల, తల్లిదండ్రుల పట్ల కరంగా ప్రవర్తిస్తున్నాడని ఆయన ఆరోపించారు. మైనర్ విద్యార్థి శివ కుమార్ ను బూతు మాటలతో మానసికంగా హింసించడమే కాకుండా, శారీరకంగా గాయపరచిన ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అతన్ని బాలల హక్కుల చట్టం ప్రకారం శిక్షించాలని కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.

రిజిస్ట్రేషన్ లేని.. బాలల సంరక్షణ కేంద్రాలను మూసి వేయండి

- రిజిస్ట్రేషన్ లేకపోతే కేసు నమోదు చేయాలి
- జిల్లా కలెక్టర్ స్పష్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం అక్టోబర్ 17 (నిఘా న్యూస్): బాలల సంరక్షణ కేంద్రాలు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్పష్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బాలల రక్షిత గృహాల నిర్వహణ పై ఆయన సంబంధిత అధికారులు స్వచ్ఛంద సంస్థలుతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. జిల్లాలో 11 బాలల సంరక్షణ కేంద్రాలు రిజిస్ట్రేషన్ చేసుకోగా 13 బాలల సంరక్షణ కేంద్రాలు రిజిస్ట్రేషన్ లేకుండా నడుస్తున్నట్లు చెప్పారు. రిజిస్ట్రేషన్ లేకుండా బాలల సంరక్షణ కేంద్రాలు నిర్వహించే కేంద్రాలపై కేసు నమోదు చేయాలన్నారు. అనుమతులు లేని బాలల సంరక్షణ కేంద్రాలను తక్షణమే మూయించాలని ఆదేశించారు. వసతీ గృహాలో ఖాళీలు ఉన్నాయని రిజిస్ట్రేషన్ లేకుండా నడుపుతున్న బాలల సంరక్షణ కేంద్రాలలో ఉన్న బాలలను ప్రభుత్వ వసతీ గృహాలలో చేర్పించాలన్నారు. వసతీ గృహాల్లో సీట్ల కేటాయింపుకు డిఈఓ, ఐసీడీఎస్ పీడీలతో కమిటీ ఉంటుందని, బాలల కోసం ఫిర్యాదులు వస్తే కమిటీకి తెలియజేయాలన్నారు. సమస్య లేకుండా చూడాలని కమిటిని ఆదేశించారు. బాలలు రక్షిత గృహాలలో దత్తతకు అర్హులైన బాలల వైద్య పరీక్షల నివేదికలు వెంటవెంటనే మహిళా శిశు సంక్షేమ అధికారిణికి సమర్పించాలని అన్నారు. ప్రైవేటు వసతీ గృహాలు రిజిస్ట్రేషన్లు డీఈవో వద్ద చేయించుకోవాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి.శాంతి శ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాలల సంరక్షణ కేంద్రాలు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలు ప్రభుత్వ పరంగా స్వచ్ఛంద సంస్థలు బాలల న్యాయ చట్టం ప్రకారం, ప్రభుత్వ నిబంధనలు అనుసరించి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉన్నదని చెప్పారు. మునగ చెట్లు మహిళలకు ఆరోగ్యానికి తొలిమెట్టు అనే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కె.సాయి ప్రత్యూష, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.మీనాక్షి, బాలల సంరక్షణ అధికారి కె.రమణ, ఆర్ఐఓ దుర్గారావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విశ్వమోహన్ రెడ్డి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సంక్షేమ అధికారిణి అనురాధ, విద్యా శాఖ ఎడి లియాఖత్ అలీఖాన్, గిరిజన సంక్షేమ శాఖ ఎటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

రాధేయపాలెంలో పల్లె పండుగ ప్రారంభం

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బల రామకృష్ణ

కోరుకొండ, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): రాజానగరం మండలం రాధేయపాలెం గ్రామంలో జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాజానగరం నియోజకవర్గంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరీ బిజెపి పార్టీ ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి ముందుగా శ్రీరాముడి దివ్య చరిత్రను సంపూర్ణ మానవాళికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగాచిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాధేయపాలెం గ్రామంలో పిడబ్ల్యూఎస్ పరిధిలో రెండు లక్షల రూపాయల అంచనా వ్యయంతో జరిగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ గా భాస్కర్

ఉప్పల్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ గా ఎం.భాస్కర్ శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. స్వీకరించిన అనంతరం కార్యాలయంలో పనిచేసే సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. ఇక్కడ పనిచేసిన సబ్ రిజిస్టర్ మేడ్చల్ జిల్లాకు బదిలీ అయ్యారు. సత్తుపల్లి లో సబ్ రిజిస్టర్ గా పనిచేసిన ఏం భాస్కర్ ఉప్పల్ కు బదిలీ అయ్యారు. పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే జిఆర్ఓ కార్యాలయానికి పని నిమిత్తం వెళ్లినట్లు తెలిసింది. శుక్రవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి పెద్ద సంఖ్యలో వినియోగదా రావడం విశేషం. ఇక్కడ పనిచేసిన సతీష్ బదిలీ కావడంతో రిజిస్ట్రేషన్ సంఖ్య పెరిగే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

దళిత నేత.. చులకనగా మాట్లాడిన వారిపై ఫిర్యాదు

బాలాపూర్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): దళిత నాయకులు, నేతలపై అనుచిత వ్యాఖ్యలు అవహేళనగా మాట్లాడిన బీఆర్ఎస్ నాయకులు ఆర్కల కామేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, సిద్దాల భరత్ అనే వారిపై మీర్పేట్ 43వ డివిజన్ కార్పొరేటర్ గజ్జెల రాంచందర్, మీర్పేట్ దళిత సంఘం నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బైగల్ల ఓం ప్రకాష్, అంబేద్కర్ సంఘం సభ్యులు ఆవుల రమేష్, సిదేశ్వర్ లు ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యకు వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. జిల్లెల్ గూడ చందన చెరువు కట్టపై దళిత నాయకులు స్వర్గీయ వెంకట స్వామి విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశామని అన్నారు. దానిపై సదరు నాయకులు స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి తమకు వ్యతిరేకంగా చెప్పి తమను దూషిస్తూ అక్కడ ఎలాంటి విగ్రహాలు ఏర్పాటు చేయకూడదని ఒత్తిడి తెచ్చారని ఫిర్యాదులో తెలిపారు. వీరిపై కమీషన్ ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అయ్యప్ప భక్తుల కోసం.. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

శ్రీకాకుళం, సెప్టెంబరు 17 (నిఘా న్యూస్): శబరిమల యాత్రకు వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక అద్దె బస్సుల సౌకర్యము కల్పిస్తున్నట్లు టెక్కలి డిపో మేనేజర్ యన్.శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం వలే టెక్కిలి డిపో నుండి శబరిమల యాత్రకు ప్రత్యేక టూర్ ప్యాకేజీలతో నిర్వహించినట్లు ఈ సంవత్సరం కూడా మూడు రకాల ప్రత్యేక టూర్ ప్యాకేజీలతో ప్రత్యేక బస్ సర్వీసులను నడప నున్నట్లు తెలిపారు. ఐదు రోజుల యాత్ర వివరములు యిలా ఉన్నాయి. టెక్కలి లో బయలుదేరి విజయవాడ ఎరుమేలి పంబ స్వామి సన్నిధానం చేరుకొని దిగువ ప్రయాణంలో శ్రీపురం కాణిపాకం తిరుపతి అన్నవరం సింహాచలం మీదుగా టెక్కలి చేరును. 7 రోజుల యాత్ర వివరములు యిలా ఉన్నాయి. టెక్కలి లో బయలుదేరి విజయవాడ కాణిపాకం శ్రీపురం భవాని పళని ఎరుమేలి పంబ సన్నిధానం చేరుకొని తిరుగు ప్రయాణంలో మధురై రామేశ్వరం తిరుపతి శ్రీకాళహస్తి విజయవాడ అన్నవరం సింహాచలం మీదుగా టెక్కలి చేరుకుంటారని వివరించారు.

యూ టర్న్ కోసం మూడు కిలోమీటర్ల ప్రయాణం

- హయత్ నగర్ జాతీయ రహదారిని పరిశీలించిన కార్పొరేటర్లు
- వెంటనే పరిష్కార చూపాలని విజ్ఞప్తి

హయత్ నగర్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): మహా నగరం నలుమూలాల విస్తరణ అభివృద్ధి పనుల్లో వేగవంతం తగ్గిన వైనం. మరీ ముఖ్యంగా ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి మల్కాపూర్ వరకు కొనసాగుతున్న జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనుల్లో నిరంతర జాప్యం అలసత్వపు పనుల వల్ల స్థానిక హయత్ నగర్ మాన్సూర బాద్ డివిజన్ల కాలనీల ప్రజలకు నిరంతరం ఇబ్బందిగా ప్రమాదకరంగా మారిందన్న హయత్ నగర్ మన్సూరాబాద్ డివిజన్ల ఇరువురు కార్పొరేటర్లు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ కొప్పుల మాట్లాడుతూ ఎల్ బి నగర్ నుండి మల్కాపూర్ వరకు జాతీయ రోడ్డు విస్తరణ పనుల సందర్భంగా హయత్ నగర్ మన్సూరాబాద్ హయత్ నగర్ పుల్ల రెడ్డి స్వీట్ హౌస్ టోల్ బేకరి వద్ద ట్రాఫిక్ పోలీస్ శాఖ డీసీపీ శ్రీనివాసులు సంబంధిత పోలీస్ శాఖ ఉన్నత అధికారులతో కలిసి హయత్ నగర్ జాతీయ రహదారిని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ రోడ్ విస్తరణ పనుల్లో భాగంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ వద్ద నుండి ఆటో నగర్ వరకు ఉన్నటువంటి మూల మలుపులు అన్ని మూసి వేయడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్డుకు ఇరువైపులా వందల కొద్దీ కాలనిలు ఉండడంతో సామాన్య ప్రజలు చిన్న చిన్న పనుల కోసం రోడ్ ఎక్కినా మూలమలుపుల కోసం దాదాపు మూడు కిలోమీటర్ల వరకు ప్రయాణం చేయవలసిన దుర్భర స్థితి ఏర్పడిందంన్నారు. పలు సందర్భాలలో ఘోర రోడ్డు ప్రమాదాల్లో పలువురు మరణించిన దాఖలాలున్నాయన్నారు. ఈ పరిస్థితి వల్ల పెరిగిన ఇంధన చార్జీల వల్ల ప్రజలకు ఆర్థికంగా మోయలేని బారము, ప్రజల సమయం వృధా అవుతుందని వారు అధికారులకు తెలిపారు. అంతేకాకుండా రోడ్ విస్తరణ పనుల్లో భాగంగా హయత్ నగర్ లోని ఆర్టీసీ కాలనీ పలు చోట్ల బైపాస్ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించి పనులు పూర్తి కాకుండానే అర్ధాంతరంగా నిర్మాణా పనులు నిలిపి వేయడంతో అటు మూల మలుపులు కూడా సమీపంలో లేక పోవడం పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణా పనులు పూర్తి కాక పోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని అధికారుల వద్ద విచారం వ్యక్త పరిచిన కార్పొరేటర్లు నవజీవన్ రెడ్డి నర్సింహా రెడ్డి. కావున సంబంధిత జాతీయ రోడ్డు విస్తరణ అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐలు శ్రీనివాస్, గట్టు మల్లు, సీఐ నవీన్ రెడ్డి బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు

స్వచ్ఛందంగా తొలగించు కునేందుకు సమయం ఇచ్చిన అధికారులు

చిలుకా నగర్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ఫుట్ పాతులను ఆక్రమించుకొని యదేచ్ఛగా వ్యాపారం-తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు శీర్షికతో ఈనెల 17వ తేదీన కలం నిఘా దినపత్రికలో ప్రచురితమైన వార్తకు ఉప్పల్ మున్సిపల్ అధికారులు స్పందించారు. శుక్రవారం మధ్యాహ్నం గణేష్ నగర్ గాంధీ విగ్రహం నుండి గుడ్ డే బారు వరకు ఫుట్ పాతులను ఆక్రమించుకున్న పలు ఆక్రమణలను ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి విజయశ్రీ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సురేష్ ల ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించారు. రాజకీయ నాయకుల ఒత్తిడి వచ్చినప్పటికిని ఫుట్ పాత్ ఆక్రమణలను అవేవీ పట్టించుకోకుండా యదేచ్ఛగా తొలగించారు. ఈ సందర్భంగా ఉప్పల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఫుట్ పాత్ లను ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తే సహించేది లేదని పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగిస్తామని వెల్లడించారు. ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించడం పట్ల చిల్కానగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ అధికారులకు, ప్రత్యేకంగా కలం నిఘా తెలుగు దినపత్రికకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది రాజు, శ్రీనివాస్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సివరేజ్ డైవర్షన్ ను ఉపయోగంలోకి తేవాలి

- 80 లక్షలతో నిర్మాణం పూర్తయినా ప్రారంభించక పోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం

నాచారం, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): నాచారం డివిజన్లో కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో పటేల్ కుంట చెరువు వద్ద నిర్మించిన సివరేజ్ డైవర్షన్ పైప్లైన్ పనులు పూర్తి అయినను ఉపయోగంలోకి తీసుకు రాక పోవడంతో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణతో కలిసి పటేల్ కుంట చెరువును పర్యవేక్షించడం జరిగింది. తక్షణమే సివరేజ్ డైవర్షన్ పైప్ లైన్ ను వాడుకలోకి తేవాలని ఆదేశించడం జరిగింది. చెరువు చుట్టూ బండు నిర్మించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం చెరువులో పేరుకు పోయిన గుర్రపు డెక్క తొలగించేందుకు ఎఫ్ టి సి యంత్రాన్ని ప్రారంభించారు. ఎరుకల బస్తీలో చెరువుకు ఆనుకొని నిర్మించుకున్న ఇండ్లలోని వారు హైడ్రా వల్ల మా ఇండ్లు పోతాయేమోనని భయపడు తుండటంతో వారికి భరోసా ఇచ్చి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత నాది అంటూ ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి గ్రేటర్ బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్, ఇరిగేషన్ అధికారులు డి ఈ నరేందర్, ఏఈ సుధీర్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

విమానం టికెట్లు ఇప్పిస్తానని..

లక్షల్లో మోసం చేసిన సుభాష్ చంద్ర గుప్తా

- విమాన టికెట్లు ఇప్పిస్తానంటూ మోసం
- కాచిగూడ పోలీసులను ఆశ్రయించిన బాధితులు

అంబర్ పేట, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): గత నెల మహారాష్ట్ర ముంబైలో జరిగిన అంతర్జాతీయ వైద్యుల కాన్ఫరెన్స్ కు హాజరు కావడానికి విదేశాల నుంచి వచ్చిన 42 మంది డాక్టర్లకు విమాన టికెట్లు ఇప్పిస్తానని సాయి వృందా ఏజెన్సీ నుంచి రూ.26 లక్షల 59 వేల రూపాయలు వసూలు చేసి బిచానా ఎత్తివేసిన ఘరానా మోసగాడి పై బాధితుడు శాఖమూరి హరీష్ కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. హిమాయత్ నగర్ కు చెందిన ఘంటసాల సుభాష్ చంద్రగుప్త (47) కాచిగూడ కుదుభిగూడ పుల్లారెడ్డి రాయల్ అపార్ట్మెంట్ లో లోటస్ హాలిడే పేరిట ట్రావెల్ ఏజెన్సీ నడుపుతున్నాడు. అందులో అకౌంటెంట్ గా సుభాష్ చంద్ర గుప్త భార్య ప్రసన్న, మేనేజర్ లావణ్యలు పనిచేస్తున్నారు. ఈ ట్రావెల్ ఏజెన్సీ ద్వారా సుభాష్ చంద్రగుప్త కస్టమర్ల వద్ద డబ్బులు తీసుకుని హాలిడే ప్యాకేజీలు, ఫ్లైట్ టికెట్స్ ఇప్పిస్తుంటాడు. ఈ క్రమంలో గత సెప్టెంబర్ 26-29 వరకు దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని ది వెస్టిన్ ముంబై ఇంటర్నేషనల్ పోవై లేక్ హోటల్లో అంతర్జాతీయ వైద్యుల సదస్సుజరిగింది. ఈ సదస్సుకు అమెరికా, సింగపూర్, ఆస్ట్రేలియా, లండన్, ఆఫ్రికా తదితర దేశాల నుంచి 42 మంది ప్రముఖ వైద్యులు హాజరయ్యారు. ఈ వైద్యుల విమాన టికెట్ల కోసం సాయి వృందా ఏజెన్సీ వారు ఈ ఏడాది జూన్ నెలలో ట్రావెల్ ఏజెన్సీ యజమాని ఘంటసాల సుభాష్ చంద్ర గుప్తాను సంప్రదించి రూ.26.59 లక్షలు చెల్లించారు. వైద్యులకు విమాన టికెట్లు ఇప్పిస్తానని నమ్మబలికిన సుభాష్ చంద్ర గుప్త మూడు నెలలు గడిచిన టికెట్లు ఇప్పించలేదు. ఈ విషయమై సాయి వృందా ఏజెన్సీ నిర్వాహకులు సుభాష్ చంద్ర గుప్తాను, కార్యాలయంలో పనిచేసే ప్రసన్న, లావణ్యలను అడిగితే రేపు మాపు అంటూ మాయ మాటలు చెబుతూ వచ్చారు. తీరా ముంబైలో జరిగే సదస్సు సమీపిస్తుండడంతో ఆందోళనకు గురైన సెప్టెంబర్ 17వ తేదీన సాయి వృందా ఏజెన్సీ నిర్వాహకులు కాచిగూడ కుతుభిగూడా లోని కార్యాలయానికి వెళ్ళగా సుభాష్ చంద్రగుప్త కనిపించలేదు. కార్యాలయానికి తాళం వేసి ఉంది. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో సాయి వృందా ఏజెన్సీ నిర్వాహకులు సెప్టెంబర్ 25వ తేదీన అధిక డబ్బులు చెల్లించి వైద్యుల కోసం విమాన టికెట్లు సమకూర్చి వారిని సదస్సుకు రప్పించాల్సి వచ్చింది. అనంతరం తమకు విమాన టికెట్లు ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసగించిన సుభాష్ చంద్ర గుప్త పై సాయి వృందా ఏజెన్సీ మేనేజర్ శాఖమూరి హరీష్ సెప్టెంబర్ 25వ తేదీన కాచిగూడ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయితే అప్పటికే సుభాష్ చంద్ర గుప్త పై రెండు కేసులు నమోదైనట్లు కాచిగూడ పోలీసులు వెల్లడించారు. ఇదేవిధంగా వైశ్య ఫెడరేషన్ ప్రతినిధులు దుబాయ్ కి వెళ్లేందుకుగాను విమాన టికెట్లు ఇప్పిస్తానని సుభాష్ చంద్ర గుప్త డబ్బులు తీసుకుని మోసగించినట్లు, విదేశాల్లో జాబ్స్ ఇప్పిస్తానని మరి కొంతమందిని మోసగించినట్లు తెలిసింది. ఈ కేసుల్లో నిందితుడైన సుభాష్ చంద్ర గుప్త కోసం పోలీసులు గాలిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్యలను సాయి వృందా ఏజెన్సీ మేనేజర్ శాఖమూరి హరీష్ కలిసి విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు బ్యాగులు అందజేసిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సేవోద్గం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు రమేష్ చౌహాన్,కట్టకింది సంజీవ రెడ్డి, శంకర్ ముదిరాజ్,నారాయణ, సంగామేశ్వర్,రాజు లయన్స్ క్లబ్ సభ్యులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్ , చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్ రావు, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): శ్రీ మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా పెద్ద అంబర్ పేట్ పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం చైర్ పర్సన్ పండుగల జయశ్రీ అధ్యక్షతన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి కౌన్సిలర్ లు పసుల రాజేందర్, తొండపు రోహిణి రెడ్డి మండల కోటేశ్వరరావు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకి కలెక్టర్ నివాళులు

సంగారెడ్డి, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): మహర్షి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నేటి యువతరం స్ఫూర్తి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు.గురువారం మహర్షి వాల్మికి జయంతిని పురస్కరించు కోని జ్యోతి ప్రజ్వలన మహర్షి చిత్ర పటం పూల మాలలు ఘనంఘా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ మహోన్నతమైన రామాయణ గ్రంథాన్ని అందించిన మహాకవి వాల్మీకనీ తెలిపారు.ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దుర్గుణాలను విడనాడి, సద్గుణాలను అలవర్చుకోవాలని, సమాజ అభ్యున్నతికి పాటుపడాలని మహా వ్యక్తి వాల్మికి తెలిపారు. వాల్మీకి రచించిన రామాయణంలోని ప్రతి ఘట్టం నైతిక, సామాజిక విలువలను ఉపదేశిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,డి ఆర్ ఓ పద్మజ రాణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్ వాష్ పై విద్యార్థులకు అవగాహన

తూప్రాన్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ లో విద్యార్థులకు చేతులు శుభ్రంగా అడుగుకోవాలని అవగాహన కల్పించారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని మనం ఆహారం తినే ముందు తిన తరువాత, వాష్ రూమ్స్ ఉపయోగిచ్చిన పుడు, మట్టిలో ఆడినపుడు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని మీరు రోజువారి దినచర్యలో కనీసం మూడు నుండి నాలుగు సార్లు చేతులను సబ్బుతో కానీ లిక్విడ్ తో కానీ శుభ్రం చేసుకొనే విధంగా చేయగలిగితే పిల్లలకు ఎటువంటి వ్యాదులు సోకకుండా నియంత్రించ వచ్చని హ్యాండ్ వాష్ ప్రాముఖ్యతను తెలియ చేశారు. అనంతరం వరలక్ష్మి ఫౌండేషన్ ప్రోగ్రాం ఆర్గనైజర్ శ్రీనివాస్ పాఠశాలకు హ్యాండ్ వాష్ లిక్విడ్ బాటిల్స్ ను ప్రిన్సిపాల్ సంధ్యారాణికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రక్షా ఉద్యోగులు చరణ్ కుమార్, రామక్రిష్ణ, శ్రీనివాస్, సుమన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, టీచర్ పద్మావతి, జయంతి, జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ విద్యా వాలంటీర్ పోచలు, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి: విఆర్డీఎస్

రాయచోటి, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): మానవ అక్రమ రవాణా ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్ద సవాలుగా మారిందని ఏఎస్పి వెంకటేశ్వర్లు, విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం ది మూమెంట్ ఇండియా, గ్రామ జ్యోతి సొసైటీ, విఆర్డిఎస్ సంస్థ సంయుక్తంగా మానవ అక్రమ రవాణా నిర్మూలన పోస్టర్లను వారు పోలీస్ స్టేషన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, నిరక్షరాస్యత కూడ అక్రమ రవాణాకు కారణమని అభిప్రాయం వ్యక్తం చేసారు. అక్రమ రవాణా నిరోదించేందుకు విద్యార్థి దశలోనే అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చలపతి, పోలీస్ సిబ్బంది చంద్ర, సుబ్రహ్మణ్యం, సహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

పౌర్ణమి సందర్భంగా అంబర్ పేట మహంకాళి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

-అంబర్ పేట, అక్టోబర్ 17 (నిఘా న్యూస్):

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

బోనకల్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): మండలంలోని పలు గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చెక్కులను అందించారు. తూటికుంట్ల గ్రామానికి చెందిన ఎం.చిట్టిబాబుకు, ముష్టికుంట్ల గ్రామానికి చెందిన మల్లయ్యకు, రామాపురం గ్రామానికి చెందిన జి.లక్ష్మికి, చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన విమలమ్మకు ఈ చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, సురేష్, రాంబాబు, మురళీ, కృష్ణ, వెంకట్రావు, వెంకటేశ్వర్లు, యోహాను, సతీష్ తదితరులు ఉన్నారు.

విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం.డి.షరీఫ్

తాండూరు, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): విధులలో చేరిన నూతన ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం.డి షరీఫ్ శుభాకాంక్షలు తెలిపారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం.డి షరీఫ్ నకు నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులు నియామక పత్రాలతో పాటు, దరఖాస్తు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్ పరిధిలో 8 మంది నూతన ఉపాధ్యాయులు నియమితులయ్యారని పేర్కొన్నారు. అందులో ఐదు మంది ఉపాధ్యాయులు తమ పాఠశాలలో నియమితులయ్యారని తెలిపారు. మిగిలిన ముగ్గురు గంగ్వార్, క్యాద్గిరా, జీవన్గి (బర్కల్) గ్రామాలలోని పాఠశాలలకు నియమితుల య్యారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. నాగరాజు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

తక్షణమే మంత్రి పరామర్శించాలని ధర్నాకు దిగిన బంధువులు

తూప్రాన్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ లోని 50 పడకల దవఖానాలో శివంపేట మండల ప్రాంతంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందిన సంఘటన విధితమే. ఇందులో భాగంగా గురువారం కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నరసాపూర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలోని పోస్టుమార్టం నిర్వహిస్తున్న శవాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సహాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా, బంధువులు నిరాకరించారు. పోస్టుమార్టం నిర్వహించిన శవాలను తీసుకెళ్లే క్రమంలో మృతుల బంధువులు తాండ వాసులు ఆందోళనకు దిగడంతో ప్రభుత్వ దవాఖాన ప్రాంగణంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సమీప బంధువులు తక్షణమే ఎక్స్గ్రేషియాతో పాటు మంత్రి వచ్చి పరామర్శించాలని జరిగిన సంఘటనకు ప్రభుత్వమే కారణమని అటువైపుగా వెళ్లి రహదారి సరైన క్రమం లేకనే ఈ ఘటన చోటు చేసుకుందని కాంగ్రెస్ నాయకులు దీనికి సమాధానం చెప్పాలని పెద్ద ఎత్తున సమీప బంధువులు గ్రామ తండావాసులు ఆందోళనకు దిగారు.

సిపిఎం జిల్లా స్థాయి విస్తృత సమావేశం

హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవి కుమార్

ఏటూరు నాగారం, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా స్థాయి విస్తృత సమావేశం గురువారం ఎండి.దావూద్ అధ్యక్షతన బిఆర్ ఫంక్షన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్, సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజన చట్టాలని ఉల్లంఘిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అటవీ పరిరక్షణ చట్టం 2022 ప్రకారం ఏజెన్సీ చట్టాలను అతిక్రమించి ఆదానికి నాలుగున్నర లక్షల ఎకరాలు ఛత్తీస్ఘడ్ లో అటవీ భూమిని కేటాయించిందని పేర్కొన్నారు. అంతేగాకుండా తెలంగాణ రాష్ట్రంలో రామగుండంలో రాడార్ యంత్రాన్ని ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించారని, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నికరంగా రాష్ట్ర ప్రయోజనాల్ని కాపాడడం కోసం ప్రయత్నించకుండా సీఎం రేవంత్ రెడ్డి మెతక వైఖరి అవలంబిస్తున్నాడని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఢిల్లీలో బిజెపికి వ్యతిరేకంగా పోరాడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర హక్కుల, నిధుల కొరకు పోరాటం చేయకుండా దాటవేస్తున్నారని, దీనిని విడనాడాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా 6 గ్యారంటీలను అమలు చేయాలని లేనియెడల సిపిఎం పార్టీ జిల్లాల వారిగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని రవికుమార్, కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

అంతేకాకుండా ములుగు జిల్లాలో పెండింగ్ లో ఉన్న పోడు భూములకు పట్టాలు అందించాలని, తునికాకు బోనస్ గిరిజనులకు అందడం లేదని వెంటనే బోనస్ తునికాకు కూలీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వాజేడు మండలంలోని మోడికుంట ప్రాజెక్టుకు నిధులు కేటాయించిన ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడం విడ్డూరమని, ప్రాజెక్టు పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.పై సమస్యల సాధన కోసం సిపిఎం పార్టీ నిరంతరం ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి,జిల్లా కార్య వర్గ సభ్యులు సాంబశివ ,రత్నం రాజేందర్, కొప్పుల రఘుపతిరావు , పొదిళ్ల చిట్టిబాబు. జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్,యం డి గఫూర్ పాషా, దుగ్గి చిరంజీవి, నర్రా శివప్రసాద్ ,కడారి నాగరాజు, అల్వాల ఐలయ్య ,గుండు రామస్వామి, చిటపట రమేష్, వసంత నాగయ్య యాదవ్, వీరబాబు, బచ్చల సౌజన్య, సువర్ణ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్ద శెట్టిపల్లెలో పల్లె పండుగ

ప్రొద్దుటూరు, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ చేకూరుతోందని టిడిపి పెద్ద శెట్టిపల్లె నాయకులు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పెద్ద శెట్టిపల్లె గ్రామంలో ఆయన అధికారులతో కలిసి 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం గ్రామ పంచాయతీలను పూర్తిగా విస్మరించడం వల్ల గ్రామాభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రస్తుతం ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణాభివృద్ధికి నడుంబిగించిందన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు ఇతర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ శ్యాం సుందర రాజు, డిఈ లక్ష్మీ నారాయణ రెడ్డి, ఏఈ గణేష్, గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అగస్త్యేశ్వరాలయంలో హెూమాలు

ప్రొద్దుటూరు, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): పట్టణంలోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ఆశ్వీయుజ పూర్ణిమ సందర్భంగా గురువారం ప్రాతః కాలం నుండి స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చన, గోపూజ గణపతి నవగ్రహ ఉపగ్రహ ఉప దేవత చండీ మహా హెూమములు దేవాలయంలో ఆలయ ఈవో రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామి రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు, వేద పాఠశాల గురువు, వారి శిష్య బృందంతో నిర్వహించారు.

సింగణపల్లిలో పొలం పిలిస్తుంది కార్యక్రమం

మర్రిపాడు, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): మర్రిపాడు మండలంలోని సింగనపల్లి, కంప సముద్రం గ్రామాలలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎస్.రామ మోహన్ తెలియజేశారు. సింగనపల్లి గ్రామంలో వరి, కంప సముద్రం గ్రామంలో సాగులో ఉన్న మిరప పంటను పరిశీలించారు. ఒక ఎకరా వరి పంటకు కావలసినకు ఐదు సెంట్ల నారుమడి లో ప్రధాన పొలంలో నాటే వారం రోజులు ముందు కేజీ కార్బో ఫ్యురాన్ 3జి గుళికలు వేసుకున్నట్లయితే కాండం తొలుచుపురుగు మరియు ఉల్లికోడు నాటిన నెల రోజులు రాకుండా కాపాడుకోవచ్చు. వరిలో నాటుకునే ముందు దుక్కిలో తప్పకుండా 10 కేజీలు జింక్ సల్ఫేట్ వేసుకోవాలి. పై పాటుగాభాస్వరం ఎరువులు వేసుకోరాదు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మరియు అనుబంధ శాఖల అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

లలితా దేవికి సామూహిక కుంకుమార్చన

ప్రొద్దుటూరు , అక్టోబర్ 17 (నిఘా న్యూస్): పాత మార్కెట్ లోని లలితా దేవి రతనాల వెంకటేశ్వర స్వామి (అన్నా చెల్లెలు) వారి ఆలయంలో గురువారం పౌర్ణమి సందర్భంగా మహిళలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాత:కాలం నుండే మూలవిరాట్టులకు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, పూజలు, పుష్పాలంకరణ, మహా నివేదన, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి మహిళల చే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించి, పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

చర్మ వ్యాధులలో గజ్జితో అప్రమత్తం

శిశు వైద్య నిపుణులు డా.దుర్గ లత

రాజేంద్రనగర్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): చిన్నారులకు సంక్రమించే చర్మ వ్యాధులలో గజ్జి ఒకటని చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దుర్గ లత వెల్లడించారు. చిన్నారులలో సంక్రమించే గజ్జిని వైద్య పరిభాషలో స్కేబీస్ అంటారని పేర్కొన్నారు. సార్కాప్టి స్ స్కేబిమై అనే పారాసైటిక్ ఇన్ఫెక్షన్ ద్వారా వ్యాధి వ్యాప్తి చెందుతుందని వివరించారు. ఇది సోకినప్పుడు చర్మం క్రింద చిన్నచిన్న రంధ్రాలతో ఉంటుందని తెలిపారు. రాజేంద్రనగర్లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ దుర్గ లత అస్వస్థతకు గురై ఆసుపత్రికి వచ్చిన చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు సోకే గజ్జి వ్యాధి లక్షణాలు తెలిపారు. ఎరుపు రంగులో చిన్న చిన్న దద్దుర్లు ఏర్పడతాయని వెల్లడించారు. ఇవి చేతివేళ్ల మధ్య, చంకలలో, చేతులపైన, కాళ్ల వెనుక భాగంలో శరీరం మొత్తం భాగాన దద్దుర్లు ఏర్పడతాయని తెలిపారు. రాత్రిపూటలో చిన్నారులకు ఈ దురదల బాధ అధికమవుతుందని తెలిపారు. ఈ క్రిమి పగులు నిద్రిస్తుందని, రాత్రి మేల్కొని గుడ్లు పెట్టే ప్రక్రియ నిర్వహిస్తుందని వివరించారు. దీంతో రాత్రిపూట బాధ ఎక్కువగా కలుగుతుందని స్పష్టం చేశారు. కారణాలు పేర్కొన్నారు. అపరిశుభ్రత వాతావరణంలో ఉండడం మూలాన, తరచుగా స్నానం చేయని చిన్నారులలో, వసతిగృహాలలో ఉండే విద్యార్థులలో ఒకరి వస్త్రాలు ఇంకొకరు వాడడం వలన ఈ వ్యాధి సంక్రమిస్తుందని కారణాలు తెలిపారు. వ్యాధి నివారణలో భాగంగా ముఖ్యంగా చిన్నారులకు శుభ్రంగా ఉంచడం, పరిశుభ్ర వాతావరణంలో ఉండేటట్లు కృషి చేయాలన్నారు. దుప్పట్లు వేడినీళ్లలో ఉతకడం మంచిదన్నారు. పైన సూచించిన లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా చిన్నపిల్లల వైద్య నిపుణులను సంప్రదించాలని కోరారు. డాక్టర్ల సూచనలు, సలహాల ప్రకారం వైద్య సేవలు పొందాలన్నారు. డాక్టర్లు సూచించిన మాత్రలు తీసుకుంటూ, (క్రీమ్) పూత ఔషధాలు దురద ఉన్న స్థానంలో పూయాలని సూచించారు. పూత ఔషధం పూసిన తర్వాత 12 గంటల అనంతరం స్నానం చేయించాలని సూచించారు. డాక్టర్లు సూచించిన ఆరోగ్య నియమావళి పాటించి, చిన్నారులందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆకాంక్షించారు.

ఓదేటమ్మ ఆలయంలో టిడిపి జిల్లా అధ్యక్షుడి పూజలు

రాయచోటి, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట, ఓదివేడు పంచాయతీలోని ప్రాచీన ఓదేటమ్మ ఆలయంలో గురువారం రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఓదేటమ్మ ఆలయానికి వచ్చిన టిడిపి జిల్లా అధ్యక్షుడు చమర్తిజగన్మోహన్ రాజుకి గ్రామస్తులతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణాసంచా పేలుస్తూ పెద్ద ఎత్తున స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన అమ్మవారికి పూజలు చేసి గ్రామ సమస్యలపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల టిడిపి అధ్యక్షుడు భాను గోపాల్ రాజు, ఓదివేడు మాజీ సర్పంచ్ లు రాచరాయుడు, వెంకటరామ రాజు, గ్రామ టిడిపి నాయకులు చలపతి, సిద్దిరాజు, రామచంద్రయ్య, రవీందర్ రాజు, నందకుమార్, అమరేశ్వర్ రాజు, సుబ్బరామరాజు, ఒకటవ వార్డు సభ్యులు రవి ప్రకాష్ రాజు, సుధాకర్, రామకృష్ణంరాజు,శీను,కల్లూరురామ్మోహన్రెడ్డి,సుబ్బరామరాజు,వాసు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండుగతో గ్రామాలకు నూతన శోభ

టిడిపి నాయకులు వీర నారాయణ రెడ్డి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): పల్లె పండుగతో గ్రామాలకు నూతన శోభ వస్తోందని మండల టిడిపి నాయకులు వీర నారాయణ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చౌదూరు గ్రామంలో ఆయన అధికారులతో కలిసి దాదాపు 15 లక్షల విలువైన సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీంతో ప్రతి గ్రామంలో నూతన శోభ సంతరించుకోనుందన్నారు. ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చంద్ర, టిడిపి నాయకులు నవ జీవన్ రెడ్డి, వెంకట శివారెడ్డి, నారాయణ రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి, రవిరెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ శ్యాం సుందర రాజు, డిఈ లక్ష్మీ నారాయణ రెడ్డి, ఏఈ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేసిన నందమూరి అభిమానులు

ప్రొద్దుటూరు, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన చిత్రం దేవర పొద్దుటూరు టౌన్ లో సింగిల్ హీరో చిత్రాలలో ఆల్ టైం టౌన్ రికార్డు కలెక్షన్ వచ్చిన సందర్భంగా గురువారం సినీ హబ్ థియేటర్ ఓనర్ రాజేశ్వర్ రెడ్డి మేనేజర్ రాజేంద్ర చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో థియేటర్ నుండి సూర్యనారాయణ రెడ్డి, రమణ, టి.రమేష్ బాబు, నందమూరి ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు టీ.రాంప్రసాద్, బాబా ఫక్రుద్దీన్, రఫీ, వాసు కొండయ్య, వెంకటేష్, అనిల్ నూర్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబిబిఎస్ విద్యార్థికి నేతాజీ ఫౌండేషన్ సాయం

ఏటూరునాగారం, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం శంకరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద యువ విద్యార్థి జనగాం రాజేష్ మంచిర్యాలలో ఇటీవలే ఎంబిబిఎస్ సీట్ సాధించాడు. అయినప్పటికీ విద్యార్థికి సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు ఖర్చులు కావాలి, కాగా తల్లిదండ్రులు కూలీ పని చేసుకునే నిరుపేద కుటుంబం కావడంతో కొడుకును చదివించే స్థోమత లేక దాతల సహాయం కోరగా యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులు ఏటూరునాగారంకు చెందిన గజ్జెల సుమన్, ఖమ్మంకు చెందిన సుగ్గాల మురళి,సుగ్గాల నిఖిల ఆధ్వర్యంలో దాతల సాయంతో సేకరించిన 10 వేల రూపాయలను గురువారం విద్యార్థి రాజేష్ కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్స్ కన్నె రాజు,బొట్టు కమలాకర్,కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,గజ్జెల సుహాన్సి, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, సృజన,జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె.ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ఊరటి రవికుమార్, యాద రవికుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్ నాగవెళ్ళి కార్తిక్ సుగ్గాల మురళి సుగ్గాల నిఖిల జాడి సాగర్ పాల్గొనడం జరిగింది.

జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాము

- టీయూడబ్ల్యూజె -ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి,
- రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి

శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చేలా యూనియన్ పనిచేస్తుందని టీయూడబ్ల్యూజె –ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా పరిధిలోని శేరిలింగంపల్లిలో ఇళ్ల స్థలాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి నాటి నుండి నేటి వరకు దశాబ్దాల కాలంగా యూనియన్ పని చేస్తుందన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చొరవతో సొసైటీలతో సంభంధం లేకుండా పనిచేసే జర్నలిస్టుల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించి,ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు,మొదటగా శేరిలింగంపల్లి నుండి శ్రీకారం చుడుతున్నట్టు పేర్కొన్నారు. వీటితో పాటు హెల్త్ కార్డుల విషయంలో కూడా యూనియన్ చొరవ చూపుతుందని అన్నారు.పని చేసే ప్రతి జర్నలిస్ట్ నిర్దేశించిన ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి సలీమ్ పాషా మాట్లాడుతూ జర్నలిస్టుల చిరకాల వాంఛ త్వరలో తిరనుందన్నారు.ఆ దిశగా కృషి చేస్తున్న చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి లకు నియోజకవర్గ జర్నలిస్టుల తరుపున ధన్యవాదాలు తెలిపారు.శేరిలింగంపల్లి యూనియన్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గములో వర్కింగ్ జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులు సమర్పించాలన్నారు.రెండు మూడు రోజుల్లో ప్రక్రియ పూర్తి చేసి సమగ్ర వివరాలను జిల్లా యూనియన్ కు పంపటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నేతలు శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ,క్రమ శిక్షణ కమిటీ కన్వీనర్ మాధవ్ రెడ్డి, సభ్యులు దూపం ప్రసాద్,శ్యామ్, శేరిలింగంపల్లి యూనియన్ వైస్ ప్రెసిడెంట్లు అశోక్ యాదవ్, ప్రణయ్, శ్రీనివాస్, కోశాధికారి వరుణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాసిన్, సంయుక్త కార్యదర్శులు నాగరత్నం, నరేష్, గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్, కార్యావర్గ సభ్యులు శంకర్,సతీష్,సీనియర్ జర్నలిస్టులు నాగేష్, మూర్తి, భూమేశ్, ప్రవీణ్, శశి, అనిల్ రెడ్డి, నర్సింలు, టిల్లు పాల్గొన్నారు.

హెూంగార్డు ఆత్మహత్య

ఉప్పల్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ఆర్థిక ఇబ్బందులతో ఓ హెూంగార్డు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం పంజాగుట్ట పోలీస్ స్టేషన్ ఎసిపి కార్యాలయంలో పనిచేసే హెూంగార్డు పోదా వెంకటయ్య (39) ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతపూర్ వెంకట్ రెడ్డి నగర్ లో భార్య సుభాషినితో కలిసి ఉంటున్నారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు చెందిన వెంకటయ్య ఆర్థిక ఇబ్బందులు మూలంగా శుక్రవారం నివసించే ఇంట్లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

ధర్మపురి, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణం రచించి, భారతదేశ సంస్కృతిని, కట్టుబాట్లను ప్రపంచానికి అందించిన గొప్ప మహాకవి అన్నారు. సమస్త మానవాళికి ఆదర్శప్రాయమైన శ్రీ రామాయణ మహాకావ్యాన్ని సంస్కృతంలో రచించి, ఆదికవిగా పేరుపొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బోయ సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

గ్రామ సభలో.. సామాజిక తనిఖీ నివేదిక తయారు చేయాలి

ఎంపీడీవో ప్రవీణ్ కుమార్

ధర్మపురి, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ధర్మారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఐనాల ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన 14వ విడత సామాజిక తనిఖీకి సంబంధించి మండలంలోని ఈజీఎస్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎస్ఆర్పీ, డీఆర్పీలతో గురువారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ నెల 18 నుండి 26వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి సామాజిక తనిఖీ నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీడీ సత్యనారాయణ, డీవీవో కొమురయ్య,ఎంపీవో రమేష్,ఏఈపీఆర్ రాజశేఖర్, ఏపీవో రవి, ఎస్ఆర్పీ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

40 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డి, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): జిల్లాలో ఎలాంటి అక్రమ మాదక ద్రవ్యాల రవాణాకు తావు లేదని జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ పేర్కొన్నారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గంజాయి అక్రమ రవాణా సంబంధించిన తగిన వివరాలు వెల్లడించారు. పోలీసులకు నమ్మదగిన సమాచారం మేరకు గురువారం మనూర్ ఎస్ఐ ఎస్ న్యాభ్ సిబ్బందితో కలిసి మనూర్ మండలం, డవూర్ ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు.ఆ సమయంలో నాగల్ గిద్ద వైపు నుండి నారాయణఖేడ్ వైపు వస్తున్న ఒక స్విఫ్ట్ డిజైర్ కారు ఆపి తనిఖీ చేసి 40 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

సిరిసిల్లలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): సిరిసిల్ల పట్టణంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి రథాన్ని లాగి రథోత్సవాన్ని ప్రారంభించారు.. విప్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఆ స్వామి వారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకొన్నారు.

నేటి తరానికి మార్గదర్శకుడు వాల్మీకి మహర్షి

డీఈవో శివ ప్రకాష్ రెడ్డి

రాయచోటి, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): రామాయణపు మహా కావ్య రచయిత, ఆదికవి మహర్షి వాల్మీకి మన దేశ వారసత్వపు మహాపురుషుడని, నేటి తరానికి స్ఫూర్తి ప్రదాతని జిల్లా విద్యాశాఖాధికారి శివ ప్రకాశ్ రెడ్డి అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఉపాధ్యాయ బృందంతో కలిసి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన గొప్పదనాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతంలో రాసిన మొదటి కావ్యం కావడంతో రామాయణాన్ని ఆదికావ్యమని అంటారన్నారు. వాల్మీకి మహర్షి బోయవాడుగా చెడు మార్గం నుంచి దైవికం వైపు మరలి సంస్కృతంలో 24 వేల శ్లోకాలతో, ఏడు కాండములతో మానవాళికి అద్భుతమైన రామాయణం కావ్యాన్ని అందిచారన్నారు. ఇది మన చరిత్ర, సంస్కృతికి ప్రామాణికంగా ఉందని తెలిపారు. మానవత్వం విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను రామాయణం మనకు అడుగడుగున బోధిస్తుందన్నారు. భారతదేశ కుటుంబ వ్యవస్థ ఇంత పటిష్టంగా ఉందంటే అది రామాయణంతోనేనన్నారు. భారత దేశం, ప్రపంచం ఉన్నన్ని రోజులు మహర్షి వాల్మీకి చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి జీవితం మానవులకు ఆదర్శప్రాయమని, ఆయన జీవితాన్ని ముందు తరాలకు తెలియజేయాలని, కృషి ఉంటే, మనిషిలో మార్పు వస్తే మనుషులు మహర్షులవుతారని, వాల్మీకి మహర్షి చరిత్ర ఇందుకు నిలువెత్తు నిదర్శనమని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు పి.యం.భాష, విజయ సారధి రెడ్డి, రామయ్య, సురేంద్ర రాజు, రవి ప్రతాప్, రవిశంకర్, డీఈవో క్యాంప్ క్లర్క్ హబీబ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పీసా చట్టం ప్రకారమే ఇందరమ్మ కమిటీలు వేయాలి

అశ్వారావుపేట, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా చట్టం లో కమిటీ ద్వారా ఇందిరమ్మ కమిటీలు వెయ్యాలి భద్రాద్రి కొత్తగూడెం ఆదివాసి నాయకుడు సంఘం సేవా సంఘం అధ్యక్షులు శివ శంకర్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు కోసం ప్రత్యేక కమిటీ వేసి గ్రామ గ్రామాన సభలు నిర్వహించి మంచి ఆలోచనతో ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చేదానికి ఏజెన్సీ పంచాయతీ ప్రాంతాల్లో (ఎస్టి) నాయకపోడు ప్రజలకు అవకాశం ఇవ్వట్లేదని అన్నారు. అసలు జిఓ రాజకియ నాయకులకు వర్తిస్తుందా లేక అధికారులకా ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళని పెట్టి వాళ్ల పార్టీ సభ్యులకు ఇళ్ళు రాసుకుంటున్నారు.కమిటీలన్నీ ఎమ్మెల్యేల పర్యవేక్షణలోనే పెడుతున్నారు.ఇక పంచాయతీలు ఎందుకు,గ్రామాలు ఎందుకు ఇంకా జీ ఓ లు ఎందుకు, ప్రజాస్వామ్యం ప్రజా పాలన ప్రభుత్వం పేదవారికి ఇళ్ళు ఇచ్చే పరిస్థితి లేదు అది మన తెలంగాణలో అసలు ప్రజాస్వామ్యమే లేదు జీ ఓ లో ఎస్సీ,ఎస్టీ, బీసీ డ్వాక్రా సభ్యులను ఇద్దరిని పెట్టాలని ఉంది. అలాంటి నీయమాలు ఏమి పాటించకుండానే కమిటీలు ఏర్పాటు చేశారు. ఆ కమిటీలు పెట్టిన సంగతి సెక్రటరీకే తెలియదు. అలా ఉంది పరిపాలన సెక్రెటరీని గ్రామసభ పెట్టి కమిటీ ఎప్పుడు ఏర్పాటు చేస్తారని అడిగితే ఆల్రెడీ క్యాంప్ ఆఫీస్ లో డిసైడ్ అయిందండి వాళ్ళు ఇచ్చిన లిస్టు ఫైనల్ అంటున్నారు. తక్షణమే ఇలాంటి ఆలోచనలు వెనకకు తీసుకొని అర్హులైన వారికి ప్రభుత్వాన్ని నుంచి వచ్చే పథకాలు అందజేసే వరకు ఆదివాసీ నాయకపోడు సేవా సంగం తరపున పోరాడుతూనే ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకపోడు జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల దుర్గయ్య పాల్గొన్నారు.

ప్రజలు కమ్యూనిస్టులను ఆదరిస్తున్నారు

- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు
- ఎర్రుపాలెం సిపిఎం కార్యదర్శిగా ప్రభాకర్

ఎర్రుపాలెం, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): సిపిఎం తొమ్మిదవ మండల మహాసభ గురువారం శుభమస్తు ఫంక్షన్ హాల్లో జరిగింది.ఈ మహాసభకి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, హాజరై జాతీయ, అంతర్జాతీయ, స్థానిక రాజకీయ రిపోర్టును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలు కమ్యూనిస్టుల వైపు ఆలోచిస్తున్నారనడానికి ఉదాహరణ శ్రీలంకలో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం శుభ పరిణామం అన్నారు. పార్టీ విస్తరణ కోసం కృషి పార్టీ నాపై నమ్మకంతో ఎర్రుపాలెం సిపిఎం మండల కార్యదర్శిగా నియమించినందుకు సిపిఎం జిల్లా నాయకత్వానికి మధిర, ఎరుపాలెం మండలాల సిపిఎం పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మద్దాల ప్రభాకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో పార్టీని బలోపేతం చేయడానికి గ్రామీణ స్థాయిలో గ్రామశాఖలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతోందన్నారు. గ్రామ స్థాయిలోని కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సహకరించండి

బిహెచ్ఈఎల్ ఈడీతో ఎమ్మెల్యే సమావేశం

పటాన్ చెరు, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల విషయంలో సంపూర్ణ సహకారం అందించాలని బిహెచ్ఈఎల్ పరిశ్రమ ఉన్నతాధికారులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం బిహెచ్ఈఎల్ పరిశ్రమ ఈడి భరణి రాజాతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారంలో బిహెచ్ఇఎల్ ఎస్టేట్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ఈడి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా.. మున్సిపల్ పరిధిలోని ఎంఐజి 2 పరిధిలో అంతర్గత మురుగునీటి కాలువ నిర్మాణ పనులకు, ఎంఐజి 2 ముఖ ద్వారం నుండి అన్నమయ్య కాలనీ మీదుగా బిమ్యుక్ వరకు గల రహదారిని మూసివేశారని వెంటనే ప్రారంభించాలని, అంతర్గత రహదారుల మరమ్మత్తు పనులకు అనుమతించాలని కోరారు. ఎస్టేట్ అధికారుల అభ్యంతరాల మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు అభివృద్ధికి నోచుకోవడం లేదని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన బెల్ ఈడి.. త్వరలోనే సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు మల్లేపల్లి సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్లను కబ్జా చేయొద్దు

శాంతినగర్ లోని డబుల్ ఇండ్ల వద్ద పోలీస్ బందోబస్తు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): సిరిసిల్ల ఇటివల కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా, పట్టా సర్టిఫికేట్ లేకుండా శాంతినగర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను చట్ట విరుద్ధంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారు. వారి ప్రయత్నాలను పోలిసుల సహాయంతో నిలవరించడం జరిగింది అని ఇక్కడ మొత్తం 204 ఇళ్ళు గత ప్రభుత్వ హయంలో నిర్మించడమైనది. కానీ వివిధ వివాదాల కారణంగా డబుల్ బెడ్రమ్ ఇళ్ళు లబ్దిదారులకు కేటాయించలేదు. ప్రభుత్వం మారిన తరువాత మిగిలిపోయిన ఇళ్లను ఎలా పంపిణీ చేయాలనే విధివిధానాలు ఇంకా విడుదల కాలేదు. కాబట్టి ఎవరు కూడా చట్ట విరుద్ధంగా అక్రమిచుకోవడానికి ప్రయత్నించవద్దు. ఇళ్ళ పంపిణీ ఏ ప్రజా ప్రతినిధి వారి రాజాకీయ అవసరాలకు వాడుకోరాదు. శాంతినగర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ దగ్గర గట్టి పోలిస్ నిఘా ఏర్పాటు చేయడమైనదని ఎవరైనా ఆక్రమణదారులు చట్ట విరుద్ధంగా ప్రవేశింప ప్రయత్నిస్తే క్రిమినల్ చర్యలు తీసుకోబడును అని సిరిసిల్ల ఆర్డిఓ తెలిపారు.

ఉచిత ఇసుకను వెంటనే విడుదల చేయాలి

పామర్రు, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో గురువారం పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ని కలిసి, బిల్డింగ్ కార్మికుల సమస్యలపై, సంక్షేమ బోర్డు పునరుద్ధరణ గురించి, ప్రత్యేకంగా ఇసుకను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, వైఎస్ఆర్ ప్రభుత్వం ఇచ్చినటువంటి దుర్మార్గపు మేమో 1214 రద్దు చేయాలని, గతంలో బిల్డింగ్ సంక్షేమ బోర్డు నుంచి ఇచ్చినటువంటి క్లెములను అమలు చేయాలని, ప్రభుత్వం వాడుకున్న సంక్షేమ బోర్డుకు నిధులు జమ చేయాలని, కోరుతూ ఎమ్మెల్యే కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం నందు కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వి.పెదబాబు, ఖాన్, కాకి రాజశేఖర్,ఇంటి రాజు, ముళ్ళపూడి విల్సన్, తోట శ్రీనివాసరావు, వై.వి.వి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

స్తంభం పల్లి బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయండి

బోయిన్పల్లి, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభంపల్లి శివారులో గల బ్రిడ్జి నిర్మాణాన్ని త్వర తగితన పూర్తి నిర్మాణం చేపట్టి ప్రజలకు ప్రయాణానికి ఇబ్బంది కలుగకుండా సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలని అలాగే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ పట్టణానికి 10 కిలోమీటర్ల మేర డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని, అలాగే చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల వ్యవసాయ దారులకు, ద్విచక్ర వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రోడ్లు పారిదర్శకంగా చేపట్టాలని ఈ సందర్భంగా మండల ప్రజా పక్షాన సిపిఎం పార్టీ గుజరాల శ్రీధర్ తెలియజేశారు.

జైళ్లలో కుల వివక్షను అంత మొందించాలి

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి

వలిగొండ, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి అక్టోబర్ 3న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలులో భాగంగా జైళ్లలో కుల వివక్షను అంతమొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్క దువ్వ సోమయ్య, పాల్వంచ జగతయ్య, తడక మోహన్, సహాయ కార్యదర్శిలు సీసా శ్రీనివాస్, బోల్లపల్లి కుమార్, చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్, ఎండి నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

దూరం ఎక్కువ బస్సులు తక్కువ

సరైన బస్సు లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

అశ్వారావుపేట, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ప్రయాణికులు తమ తమ గ్రామాల నుంచి ఇతర గ్రామాలకు ప్రయాణం చేయాలంటే సురక్షితమైన ప్రయాణం కోసం బస్సుల కోసం వేచి చూస్తున్నారు. కానీ ఈ రోడ్డు మార్గాన ప్రయాణించాలంటే గంటల తరబడి వేచి ఉండాల్సిందే.అశ్వారావుపేట బస్సు స్టేషన్ నుండి జంగారెడ్డిగూడెం, ఏలూరు దాదాపు 100 కిలోమీటర్ల పైన ప్రయాణం చేసే ప్రయాణికులు. అశ్వారావుపేట మార్గాన వెళ్లడానికి బస్సులు సరైన సమయంలో టైంకు రావడం లేదు అని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎవరు పట్టించుకోవడం లేదని అంటున్నారు. దూరం ఎక్కువ బస్సులు తక్కువ కావడంతో ఎప్పుడు వస్తాయో ఎప్పుడు పోతాయో తెలియక బస్సు షెల్టర్ల వద్ద ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు.

వాల్మీకి మహర్షికి జిల్లా ఎస్పీ నివాళులు

నారాయణపేట, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి ఎస్పి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి బోయవాణిగా జీవితం గడిపి సప్తబుషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అద్భుతమైన రామాయణ గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకీని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని అన్నారు.

గోపాలపెంట ఇసుక రీచ్ ప్రారంభం

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, అక్టోబరు17 (నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉచిత ఇసుక విధానాన్ని జిల్లాలో ప్రారంభించినట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. నరసన్నపేట నియోజకవర్గం గోపాలపెంట ఇసుక రీచ్ ను ప్రారంభించిన ఆయన మరో రెండు రోజుల్లో జిల్లాలో ఐదు చోట్ల కొత్త రీచ్ లను ప్రారంభించి పూర్తిస్థాయిలో వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. ఆయా రీచ్ లలో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కూలీల ద్వారా ఇసుక తవ్వకాలు చేయించి, ఒడ్డున ఉండే స్టాక్ పాయింట్ నకు ట్రాక్టర్ల ద్వారా చేరవేస్తామని చెప్పారు. అక్కడ నుంచి జెసిబిల సహాయంతో 24 గంటల పాటు అవసరం మేరకు రీచ్ లను నిర్వహిస్తామని స్పష్టం చేశారు.ఇటీవల ఆరు ఇసుక రీచ్ లలో తవ్వకాల కోసం టెండర్లను పిలవగా పూర్తిస్థాయిలో బిడ్లను దాఖలు చేయని వారిని అనర్హులుగా గుర్తించామని అన్నారు. కావలసినంత సమయం ఇచ్చినప్పటికీ వాహనాల వివరాలను ఇవ్వని, వర్క్ ఎప్పటికి పూర్తి చేస్తామనే సమాచారం ఇవ్వని, అలాగే అఫిడవిట్లు దాఖలు చేయని వారిని ప్రక్రియ నుంచి తప్పించామని చెప్పారు. ప్రభుత్వం 16వ తేదీ నుంచి ఇసుక రీచ్ లను ప్రారంభించాలని నిర్ణయించడంతో నామినేషన్ పద్ధతిపై గోపాలపెంట ఇసుక రీచ్ ను ప్రారంభించామని స్పష్టం చేశారు. పాత టెండర్లను రద్దు చేశామని త్వరలోనే రీ టెండర్లు పిలుస్తామని చెప్పారు. ఎటువంటి ఆటంకం కలగకుండా ఇసుక సరఫరా విధానం అత్యంత పారదర్శకంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు.

అంబేద్కర్ భవన్‌ను పునర్నిర్మించాలి

ఎపి రాష్ట్ర మాల మహానాడు

కడప, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): వైయస్సార్ కడప జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ ను ఎపి రాష్ట్ర మాల మహానాడు విజయ శేఖర్ వర్గం రాయల సీమ అధ్యక్షుడు జేష్మాది భాస్కర్, కడప నగర అధ్యక్షులు చెంచుల దేవిడ్, సత్యరాజ్, లు గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. 30 ఏళ్ల క్రితం అంబేద్కర్ భవనము కడప లోని మృత్యుంజయ కుంట వై జంక్షన్ నందు నిర్మించారని , ప్రస్తుతం శిథిలావస్థకు చేరిందని, భవనాన్ని పునర్నిర్మాణం చేసి దళితులకు కేటాయించాలని కోరారు. కడప సిటీ నందు అంబేద్కర్ భవనం మిటింగ్ ల కోసం జయంతి, వర్ధంతి జరుపు కోనుటకు సమావేశాలకు, చుట్ట ప్రక్కల నుండి వస్తున్న ధళిత సంఘాలకు ఉపయోగ పడేలాగున సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. దళిత సంఘాలకు, అంబేద్కర్ భవనాన్ని పునర్నిర్మాణం చేయాలని కోరారు.

నేడు ప్రొ కబడ్డీ సీజన్-11 ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ప్రో కబడ్డీ లీగ్(కేపీఎల్) శుక్రవారం(నేడు) గచ్చిబౌలి జిఎంసిబి ఇండోర్ స్టేడియంలో తెలుగు టైటాన్స్, బెంగళూరు బుల్స్ జట్ల మధ్య జరిగే ఉత్కంఠభరితమైన ఓపెనర్‌తో లీగ్ ప్రారంభం కానుందని పీకేఎల్ లీగ్ కమీషనర్, హెడ్ ఆఫ్ స్పోర్ట్స్ లీగ్ అనుపమ్ గోస్వామి పేర్కొన్నారు. కొత్త సీజన్‌ను పురస్కరించుకుని హయత్ ప్లేస్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. వారు మాట్లాడుతూ మెటాతో మా భాగస్వామ్యం ఫలితంగా పీకేఎల్ కెప్టెన్‌లు, ప్రముఖ సృష్టికర్తల బృందంతో ప్రదర్శన మ్యాచ్ నిర్వహించడం అత్యంత ఉత్తేజకరమైన క్షణాలలో ఒకటి అన్నారు. ఈ మ్యాచ్‌కు హాజరైన ప్రముఖ సృష్టికర్తల్లో బిగ్ నెర్డ్స్, హార్దిక్ బంగా, సిధాంత్ సర్ఖేర్, ఆశిష్ సింగ్, ఇతరులతో సహా, క్రీడకు సరికొత్త మరియు ఆకర్షణీయమైన చైతన్యాన్ని తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మషాల్ స్పోర్ట్స్‌లో టీమ్ కెప్టెన్‌లు పవన్ సెహ్రావత్(తెలుగు టైటాన్స్), పర్దీప్ నర్వాల్(బెంగళూరు బుల్స్)తో కలిసి మిగిలిన 10 జట్ల కెప్టెన్లు పాల్గొన్నారు.

ఆస్ట్రేలియాలో ఎంపీ బైరెడ్డికి సన్మానం

నంద్యాల, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ఆస్ట్రేలియా పార్లమెంట్ ఉభయ సభల పార్లమెంట్ సభ్యులు గురువారం భారతదేశ పార్లమెంట్ ప్రతినిధి, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆస్ట్రేలియా మెల్ బోర్న్ విక్టోరియన్ పార్లమెంట్ భవనంలో ఘనంగా సత్కరించి, మెమోంటో అందించి ఆస్ట్రేలియా పార్లమెంట్ సమావేశ మందిరం లోకి ఆహ్వానించారు.

అక్కాచెల్లెళ్ల చెరువులో...

చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే

వలిగొండ, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని అక్కాచెల్లెళ్ల చెరువులో గురువారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా మత్స్య కార్మికులకు ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్య కార్మికులకు ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రతి మత్స్య కార్మిక సంఘానికి చేప పిల్లలు పంపిణీ చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు మత్స్య కార్మికులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన అన్నారు. మత్స్య కార్మికులు ప్రభుత్వం అందించే సహకారాన్ని సద్వినియోగం చేసకొని చేపల పిల్లల ద్వారా అధిక మొత్తంలో ఆదాయం సంపాదించాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రైతు రుణమాఫీని మాఫీ చేయడం జరిగిందని అదేవిధంగా రైతుబంధు రైతు బీమా కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నిటిని నెరవేరుస్తుందని అదేవిధంగా రేషన్ కార్డులను ఇవ్వడానికి విధివిధానాలను ఖరారు చేస్తుందని త్వరలో అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏడిఇ రాజారామ్ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సోమనబోయిన సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంభం విద్యాసాగర్ రెడ్డి, నాయకులు బత్తిని లింగయ్య, బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న, బోళ్ళ శ్రీనివాస్, కొండూరి భాస్కర్, దబ్బా పాండు, బత్తిని నగేష్, కొండూరు సాయి, బత్తిని వరుణ్,

పట్టణ యూత్ అధ్యక్షులు పుసుకూరి లింగస్వామి, రాచమల్ల తిరుపతి, మారగోని నరసింహ, మల్లికార్జున్, బోళ్ల రామచందర్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ రిజిస్ట్రేషన్ జరుగుతున్నా...

కమిషనర్ నిర్లక్ష్యం లోని మర్మమేంటి..?

- ఆధారాలతో పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం
- సకాలంలో స్పందించకపోవడంతో ప్లాట్లు కొనుగోలు చేస్తున్న అమాయకులు

బాలాపూర్, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): కార్పొరేషన్ కు ఆదాయం వచ్చే టౌన్ ప్లానింగ్ సెక్షన్ అలసత్వంతో సకాలంలో స్పందించక పోవడంతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్లు మళ్ళీ ఇతరులకు తిరిగి విక్రయిస్తున్నారని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి కార్పొరేషన్ మేయర్, కమీషనర్ లపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మేరకు నాదర్ గుల్ బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గత నెల రోజులలో రెండు సార్లు 31వ డివిజన్ లో సర్వే నంబర్ 743, 746, 748, 749, 750 సర్వే నంబర్లలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయని ఆధారాలతో సహా స్థానిక మేయర్, కమీషనర్లకు ఫిర్యాదు చేసినా స్పందించక పోవడంతో సదరు ప్లాట్లు తిరిగి విక్రయిస్తున్నారని తెలిసి కూడా చర్యలు తీసుకోక పోవడంలో మతలబు ఏమిటని సూటిగా ప్రశ్నించారు. మొదట కొనుగోలు చేసిన వ్యక్తులే అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయని ఆరోపిస్తున్న స్థలంలో మళ్లీ కొనుగోలు చేసి బ్యాంకులలో మార్టిగేజ్ చేసుకుంటున్నారని, రిజిస్ట్రేషన్ అయిన మరుసటి రోజే బ్యాంక్ లోన్లు తీసుకోవడంలో మరిన్ని అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు. సంబంధిత వ్యవహారంపై స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించాలని ఆయన కోరారు. ఇటువంటి అక్రమ వ్యవహారాలతో సామాన్య ప్రజలు మోసపోకుండా అధికారులు స్పందించి పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు ఏనుగు రాంరెడ్డి, తర్రె మల్లేష్ యాదవ్, కిసాన్ మోర్చా నాయకులు కళ్లెం లక్ష్మారెడ్డి, మోతీలాల్ నాయక్, శివరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాతో పాటు.. కూలీ భరోసాను ఇవ్వండి

బికెఎంయు నాయకులు తాటి

ఖమ్మం, అక్టోబర్ 17(నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు హామీలను తక్షణం అమలు చేయాలని భారత్ ఖేత్ మద్దూర్ యూనియన్ (బికెఎంయు) జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు మాత్రం పూర్తి స్థాయిలో అమలవుతుందని మిగిలిన గ్యారెంటీలపై ప్రభుత్వం దృష్టిసారించాలని ఆయన కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం గురువారం జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. సమావేశంలో తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,పేద మహిళా కూలీలకు ఏడాదికి రూ.12వేలు,వృద్ధులకు రూ. 4వేలు,దివ్యాంగులకు రూ.6వేలు నెలవారి పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చారని ఆ హామీని నిలబెట్టుకోవాలన్నారు.నిరుపేదలకు ఎటువంటి పైరవీకి తవివ్వకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు ఇతరత్రా ఖర్చులతో పూర్తిగా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కూలీల పరిస్థితి ఇబ్బందికరంగా మారిందన్నారు. ఆదాయం సరైన రీతిలో లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఆర్థిక చేయూతనివ్వాలని ఆయన కోరారు.రైతులకు రైతు భరోసా అమలు చేస్తామని ప్రకటించారని అదే రీతిలో కూలీలకు ప్రభుత్వం అండగా నిలిచి కూలీ భరోసాను ప్రకటించాలని తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి త్వరలో పోరాట కార్యచరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో బికెఎంయు నాయకులు పగిళ్ల వీరభద్రం,రామలక్ష్మి,పిట్టల రాంబాబు,భూక్యా సేవియా తదితరులు పాల్గొన్నారు.

వెలుగుట్ట దేవాలయంలో చోరీకి యత్నం

- వాచ్ మెన్ అప్రమత్తతతో పారిపోయిన వైనం
- సీసీ ఫుటేజీల్లో దుండగుడి దృశ్యాలు రికార్డింగ్
- పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆలయ చైర్మన్ జన్ని రఘు

ఉప్పల్, అక్టోబర్ 17(నిఘా న్యూస్): ఉప్పల్ క్రికెట్ స్టేడియం పక్కనే ఉన్న వెలుగుట్ట శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవాలయంలో ఓ దుండగుడు హుండీ దొంగిలించే యత్నం చేసి విఫలమయ్యాడు. ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం పదిన్నర గంటల ప్రాంతంలో ఓ అగంతకుడు గుడి వెనుక భాగం నుండి గుడిలోకి ప్రవేశించి ఆలయంలోని హుండీ తాళం పగలగొట్టి డోర్ తెరిచే ప్రయత్నం చేశాడు. ఆ సమయంలో ఉన్న వాచ్మెన్ పరమేశ్వర్ శబ్దం విని కేకలు పెట్టాడు. అగంతకుడు వాచ్ మెన్ అరుపులు విని పరిగెత్తుకుంటూ గుడిలోంచి వెళ్లిపోయాడు. హుండీ పగలగొట్టే దృశ్యాలు పరిగెత్తుకుంటూ వెళ్లిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ జన్ని రఘు, ఆలయ క్లర్కు చంద్ర శేఖర్ ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేసి సీసీ ఫుటేజ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జన్ని రఘు, కమిటీ సభ్యులు రోండ్ల శ్రీకాంత్ రెడ్డి, ప్యాట మురళి, ముందడి రమేష్ రెడ్డి, విజయ్ మాట్లాడుతూ ఆలయ చుట్టూ పటిష్టమైన ప్రహరీ గోడను ప్రభుత్వం నిర్మించేందుకు ప్రయత్నించాలని కోరారు. రాత్రి సమయాల్లో దేవాలయం పరిసర ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని ఉప్పల్ పోలీసులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం



ఉదయం అదే హుండీని ఈవో రమాదేవి, ఆలయ కమిటీ చైర్మన్ జన్ని రఘు, సభ్యులు రోండ్ల శ్రీకాంత్ రెడ్డి, ప్యాట మురళి, మందాడి రమేష్ రెడ్డి, విజయ్ కుమార్, ఆలయ ఈవో రమాదేవి,ఆలయ క్లర్క్ చంద్రశేఖర్ అందరి సమక్షంలో లెక్కించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వచ్చిన హుండీ ఆదాయం మొత్తం 59 వేల రూపాయలు వచ్చిందని తెలిపారు.

పురాతన శివాలయాన్ని పునర్నిర్మించాలి

జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

ములుగు, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ములుగు మండలం జాకారం గ్రామ శివారులో గల పురాతన శివాలయాన్ని గురువారం అధికారులు, గ్రామస్తులతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయ చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని పంచాయతీ శాఖ అధికారులను,ఆలయ స్థల హద్దులను గుర్తించి పూర్తి హద్దుల వివరాలను సమర్పించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అంతేకాకుండా గుడిని అభివృద్ధి చేయుటకు పురావాస్తు శాఖ అధికారులకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

చికిత్స కోసం వస్తే చీదరించు కుంటున్నారు

టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రిలో మారని సిబ్బంది, డాక్టర్ల తీరు

శ్రీకాకుళం, అక్టోబర్ 17 (నిఘా న్యూస్): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు ఎన్ని సార్లు హెచ్చరించినప్పటికీ టెక్కలి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వైద్యుల వ్యవహార శైలి మాత్రం మారలేదని పలువురు అంటున్నారు.శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో గల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రోగులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిజెపి మోర్చ జిల్లా అధ్యక్షులు జన్నిపరమేశ్వరరావు, స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ చిట్టి బారికి లింగరాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు పెనిమిటి ఉమాబాబు గురువారం పరిశీలించడం జరిగింది. కడుపు నొప్పితో వచ్చిన గిరిజన పేషెంట్ కి చూడకుండానే శ్రీకాకుళం వెళ్ళిపొమని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు.శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నటువంటి వృద్ధురాలికి టాబ్లెట్లు ఇచ్చి కనీసం ఆరోగ్య పరిస్థితి చూడకుండా ఇంటికి వెళ్లి పొమ్మన్నారు.బెడ్ పైన ఉన్న మృత దేహాన్ని తొలగించి బెడ్ షీట్ మార్చకుండా వచ్చిన రోగులకు పడుకుని పెట్టి చికిత్స అందించడం జరుగుతుందని ఆరోపించారు. పేద రోగులకు అవసరమైనప్పుడు రక్తం లేదని బయట నుండి తెచ్చుకోమని చెప్పడం, కనీసం బెడ్ సీట్లు అందజేయడం లేదని,రోగులు తెచ్చిన దుప్పట్లతో పడుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ చెప్పడం జరిగిందని వివరించారు.ఆర్థిక స్థోమత లేని పేదలు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ట్రీట్మెంట్ సరిగ్గా చేయడం లేదని, ఇంజక్షన్ చేయడానికి వచ్చిన నర్సులు దురుసుగా ప్రవర్తించి, గంటలు కొద్ది సమయం వెల్లదీస్తున్నారని బీజేపీ నాయకులకు చెప్పి రోగులు కన్నీరు పెట్టుకున్నారు.బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు దృష్టికి,రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో... ప్రజా టైమ్స్ ఎడిటర్ మృతి



గోల్కొండ, అక్టోబర్ 17(నిఘా న్యూస్): పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ పోయించుకుని ద్విచక్ర వాహనంపై వస్తున్న సీనియర్ జర్నలిస్టును టిప్పర్ లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందిన సంఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. గురువారం సాయంత్రం ప్రజా టైమ్స్ ఎడిటర్ రాములు గౌడ్ నార్సింగ్ నుండి అత్తాపూర్‌కు వెళ్తూ రాయల్ ఫంక్షనల్ సమీపంలో పెట్రోల్ పంపులో పెట్రోల్ కోసం ఆగాడు. తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ పోయించుకుని రాములు గౌడ్ రోడ్డుపైకి వెళ్లే క్రమంలో వేగంగా వచ్చిన టిప్పర్ లారీ ఆయనను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను స్థానికులు చికిత్స నిమిత్తం లంగర్ హౌస్ రెనో హాస్పిటల్ తీసుకు రాగా అప్పటికే రాములు గౌడ్ మృతి చెందారు. ప్రమాద ఘటన జరిగి రెండు గంటలైనా గోల్కొండ పోలీసులు ఆస్పత్రికి రాలేదని అక్కడికి వచ్చిన పాత్రికేయులు ఆరోపించారు. ఫోన్ చేసినా పోలీసులు స్పందించలేదని వారు తెలిపారు. పోలీసులు వచ్చి పంచనామా నిర్వహిస్తేనే మృతదేహాన్ని మార్చురీకి పంపిస్తామని ఆసుపత్రి వర్గాలు తెలిపాయని వారు పేర్కొన్నారు. మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్, సుభాష్ రెడ్డి బిజెపి నాయకులు కొమురయ్య మల్లారెడ్డి, ఆసుపత్రికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com